

కేటీఆర్ ప్రస్తావన నా దగ్గర తెచ్చి నా నోరు పాడు చేయకండి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




పరకామణి నిందితుడిని హత్య చేయిస్తారేమో


సంపుటి : 03 సంచిక : 296 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 09-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### దొంగతనం చేసిన వ్యక్తే పశ్చాత్తాపం చెందుతుంటే...

# జగన్ ఇంకా వెనకేసుకొస్తున్నారు

## పరకామణి దొంగను జగన్ వెనకేస్తున్నారు

పరకామణి దొంగతనం కేసులో జగన్‌పై మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర విమర్శలు

గంజాయి సరఫరాదారు కొండారెడ్డిని సైతం జగన్ వెనకేస్తున్నారని ఆరోపణ

తిరుమల పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తి పశ్చాత్తాపపడుతుంటే, దానిని మాజీ సీఎం జగన్ 'చిన్న తప్పు'గా అభివరించి వెనకేసుకురావడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.



తిరుమల పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తి పశ్చాత్తాపపడుతుంటే, దానిని మాజీ సీఎం జగన్ 'చిన్న తప్పు'గా అభివరించి వెనకేసుకురావడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మిగతా 2లో

### త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్ఎమ్‌జీలు



త్వరలో భారత్‌కు 40 వేల లైట్ మెషీన్ గన్లు సరఫరా చేసేందుకు ఇజ్రాయెల్ రక్షణ సంస్థ సిద్ధమవుతోంది. ఇరుదేశాల మధ్య కుదిరిన రక్షణ ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్‌కి చెందిన సంస్థ భారత్‌కు లైట్ మెషిన్ గన్స్ సరఫరా చేయడానికి రెడీ అయ్యింది.

త్వరలో భారత్‌కు 40 వేల లైట్ మెషీన్ గన్లు సరఫరా చేసేందుకు మిగతా 2లో

### సెంట్రల్ విజిలెన్స్ కమిషన్

# మార్గదర్శకాలకూ తూట్లు

## సర్వం భవ్యం.. అనామక సంస్థకు పెద్దపీట

లాభాపేక్ష లేకుండా సేవా

దృకథంతో ముందుకొచ్చిన

వాటిని పట్టించుకోని వైనం

టెక్నికల్ ప్రజంటేషన్ పేరుతో టీడీపీకి చెందిన వ్యక్తికి అప్పగింత

తద్వారా మీకింత-మాకింత అంటూ కమీషన్లు దండుకునేలా స్కెచ్



వేల కోట్ల రూపాయల టర్నోవర్ కలిగిన, అంతర్జాతీయంగా పేరుగాంచిన, వైద్య రంగంలో అపార అనుభవం ఉన్న విఖ్యాత సంస్థలను కాదని అతి చిన్న, మిగతా 2లో

## 'రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే'





- రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.
- ఆయనను ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు కలిశారు.
- అన్ని కాలాలు అనుకూలంగా ఉండవని కొన్ని కష్ట సమయాలు వస్తాయని, వాటిని తట్టుకోవాలని తెలిపారు.

రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆయనను ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు కలిశారు. మిగతా 2లో

తెలంగాణ శాసనసభ పనితీరులో లోపాలున్నాయ్..

తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపామన్న సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం: సీఎం రేవంత్

ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని స్పష్టం

దేవరకొండ అభివృద్ధికి పలు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి

పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధి చేసేవారినే గెలిపించాలని పిలుపు

'నేటి అవసరాలు తీర్చి..పేదల సంక్షేమం కూర్చి ఇదే అదుతేం అని మేం సరిపెట్టలేదు.

స్వతంత్ర భారత ప్రయాణం వందేళ్ల మైలురాయికి చేరే సందర్భ 2047 నాటికి మన తెలంగాణ ఎట్లుండాలి.

ఎక్కడ ఉండాలో లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేశాం.

గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు మేం ప్రాణం పోశాం.

ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీసౌండ్ చేసేలా ప్రణాళికలు రూపొందించాం.

భారత దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశాం.

భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క. నిన్నటి వరకు ఒక లెక్కం.

### భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ

# ప్రగతికి వేగుచుక్క

## భారత గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణ

## ప్రారంభమైన "తెలంగాణ రైజింగ్" గ్లోబల్ సమ్మిట్

## రైతుకు దన్నుగా నిలుస్తాం

## కేసీఆర్‌కు కేటీఆరే పెద్ద గుదిబండ: సీఎం రేవంత్ రెడ్డి



"తెలంగాణ రైజింగ్" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ అట్టహాసంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రారంభమైంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న ఈ సమ్మిట్ కు తెలంగాణ మిగతా 2లో

## ట్రెండింగ్ లో ఉన్న వారి పేర్లు పెడుతున్నారు



- అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా నామకరణం
- హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చాలన్న బండి సంజయ్
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని సంచలన ప్రతిపాదన చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని సంచలన ప్రతిపాదన చేశారు. త్వరలో జరగనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్"కు ప్రపంచవ్యాప్త గుర్తింపు మిగతా 2లో

## మళ్లీ భగ్గుమన్న పాక్-ఆఫ్ఘాన్ సరిహద్దులు

పాకిస్తాన్‌ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులు మళ్లీ భగ్గుమన్నాయి.

వీరి మధ్య మధ్య శాంతి ఒప్పందం జరిగిన 48 గంటల వ్యవధిలోనే మళ్లీ ఇరు దేశాలు మళ్లీ కాల్పులకు తెగబడ్డాయి.



పాకిస్తాన్‌ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులు మళ్లీ భగ్గుమన్నాయి. వీరి మధ్య మధ్య శాంతి ఒప్పందం జరిగిన 48 గంటల వ్యవధిలోనే మళ్లీ ఇరు దేశాలు మళ్లీ కాల్పులకు తెగబడ్డాయి. మిగతా 2లో

## అంపశయ్యపై 'ఇండియా' కూటమి.. ఒమర్ అబ్దుల్లా

విపక్ష 'ఇండియా' కూటమి ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి, ఎన్‌సీపీ నేత ఒమర్ అబ్దుల్లా ఉన్నారు.



న్యూఢిల్లీ: విపక్ష 'ఇండియా' కూటమి ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి, ఎన్‌సీపీ నేత ఒమర్ అబ్దుల్లా ఉన్నారు. బిహార్ సీఎం నితీశ్ కుమార్ ను మిగతా 2లో

## పాక్ ఆర్మీ చీఫ్‌ను అరెస్ట్ చేయాలి.. పెంటగాన్ మాజీ అధికారి రూబిన్

భారత్‌కు అమెరికా క్షమాపణ చెప్పాలి

పాకిస్థాన్ రక్షణ దళాల అధిపతి అసీం మునీర్‌ను అరెస్ట్ చేయాలని, ఆ దేశాన్ని 'ఉగ్రవాద ప్రాయోజిత రాజ్యం'గా ప్రకటించాలని అమెరికా రక్షణ శాఖ పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ వ్యాఖ్యానించారు.



వాషింగ్టన్: పాకిస్థాన్ రక్షణ దళాల అధిపతి అసీం మునీర్‌ను అరెస్ట్ చేయాలని, ఆ దేశాన్ని 'ఉగ్రవాద ప్రాయోజిత రాజ్యం'గా ప్రకటించాలని అమెరికా రక్షణ శాఖ పెంటగాన్ మాజీ అధికారి మిగతా 2లో

## పారదర్శకంగా దర్యాప్తు జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలి



- తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై పారదర్శకంగా దర్యాప్తు జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఎంపీ గురుమూర్తి కోరారు.
- ఈ మేరక కేంద్ర విద్యాశాఖ, నైపుణ్య అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు లేఖ రాశారు.

ఢిల్లీ: తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై పారదర్శకంగా దర్యాప్తు జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని మిగతా 2లో

చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదని వ్యాఖ్య... రెడ్ బుక్ ప్రస్తావన

స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారిందన్న మంత్రి

విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుందన్న మంత్రి

డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్

ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేశ్ కు వేదాశీర్వచనాలు అందించారు.

ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు.

### ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం.. మా కుటుంబానికి

# మీరు కొండంత బలం

## ఏపీని స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుస్తాం

## ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసులను గుండెల్లో పెట్టుకుంటాం

## కూటమి ప్రభుత్వ లక్ష్యం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడం

## చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు

ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ మిగతా 2లో

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్.



## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును ప్రశ్నిస్తున్న వారికి ఇదే సమాధానం



- ఇండిగో వైఫల్యం నేపథ్యంలో రామ్మోహన్ నాయుడుపై విమర్శలు
- విమర్శలను తిప్పికొట్టిన లావు శ్రీకృష్ణదేవరాయలు
- 8 పాయింట్లతో ట్వీట్

ఇండిగో ఎయిర్ లైన్స్ వైఫల్యం నేపథ్యంలో, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వైఖరిపై వస్తున్న విమర్శలను టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తిప్పికొట్టారు. విమానయాన రంగంలో కేవలం మిగతా 2లో

## మళ్లీ భగ్గుమన్న పాక్-ఆఫ్ఘాన్ సరిహద్దులు

ఈ ఘటనలో తమ దేశాలనికి చెందిన ఐదుగురు పౌరులు మృతిచెందిన విషయాన్ని ఆఫ్ఘనిస్తాన్ ధృవీకరించింది. ఇరు దేశాల మధ్య హెూరాహెూరీగా కాల్పులు జరిగియాని, పాకిస్తాన్ తమ సరిహద్దులు వెంబడి కాల్పులకు ఉపక్రమించిందని ఆఫ్ఘాన్ అధికారులు స్పష్టం చేశారు. వారి దాడుల్ని సమర్ధవంతంగా తిప్పికొట్టామని, కాకపోతే ఐదుగురు పౌరులు మృత్యువాత పడటం బాధాకరమని ఆఫ్ఘాన్ వర్గాలు పేర్కొన్నాయి. దాంతో ఇరుదేశాల మధ్య రెండు రోజుల క్రితం జరిగిన శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లయ్యింది. ఈ ఏడాది అక్టోబర్‌లో, ఆపై నవంబర్‌లో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగ్గా, తాజాగా వీరి మధ్య మరొకసారి ఒప్పందం జరిగింది. అయినప్పటికీ సరిహద్దుల వెంబడి ఇరు దేశాలు కాల్పులు జరుపుకోవడం మళ్లీ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది.

## అంపశయ్యపై 'ఇండియా' కూటమి.. ఒమర్ అబ్దుల్లా

మళ్లీ ఎన్డీయేకు తాము నెట్టేసినట్టు అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బిహార్ ఎన్నికల తర్వాత కూటమి పరిస్థితి మరింత దిగజారిందని ఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో ఒమర్ తెలిపారు.లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 2023లో ఇండియా కూటమి కోసం నితీశ్ చేసిన ప్రయత్నాలను ఒమర్ ప్రస్తావించారు. నితీశ్‌ను ఇండియా కూటమి కన్వీనర్‌గా చేసే విషయమై తాము అప్పట్లో జరిగిన సమావేశంలో చర్చించామన్నారు. నితీశ్ కూడా అందులో పాల్గొన్నట్టు చెప్పారు. ఆయన పేరును తాము గట్టిగానే ప్రతిపాదించామని, అయితే మరో నేత వీటో పవర్‌తో ఉన్నారని తెలిపారు.ఆర్జేడీతో కొద్దికాలం భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ జేడీయూ 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎన్డీయేలో చేరింది. ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్వీప్ సాధించింది.

### పాక్ ఆర్మీ చీఫ్‌ను అరెస్ట్ చేయాలి.. పెంటగాన్ మాజీ అధికారి రూబిన్

మైఖేల్ రూబిన్ వ్యాఖ్యానించారు. ఇటీవల ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రూబిన్ మాట్లాడుతూ, అమెరికా పాకిస్థాన్ వైపు ఉండటంలో అర్థం లేదన్నారు.అమెరికా పాక్‌ను అక్కున చేర్చుకోవడంలో వ్యూహాత్మక తర్కం ఏమీ లేదని చెప్పారు. అసీం మునీర్ అమెరికాకు వస్తే ఆయనను గౌరవించడానికి బదులు అరెస్ట్ చేయాలని అన్నారు. భారత్ పట్ల నిరుడు ప్రవర్తించిన తీరుకు ఆ దేశానికి అమెరికా క్షమాపణ చెప్పాలన్నారు.

## 'రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే'

ఈ సందర్భంగా వారితో కేసీఆర్ మాట్లాడారు. అన్ని కాలాలు అనుకూలంగా ఉండవని కొన్ని కష్ట సమాయాలు వస్తాయని, వాటిని తట్టుకోవాలని తెలిపారు. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచి రోజులు వస్తాయని అప్పటి వరకూ ప్రజలు అధైర్యపడొద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమో చేస్తుందని, ప్రజలు ఆశలు పెట్టుకొని ఆగం కావద్దని మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలనుద్దేశించి వ్యాఖ్యలు చేశారు.ఇక 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత కేసీఆర్ సీఎం పదవిని కోల్పోయారు. అనంతరం ఆయన పెద్దగా పబ్లిక్‌గా కనిపించలేదు. 2023 డిసెంబర్ 4న గజ్వేల్‌లో తన ఫార్మ్‌హౌస్‌లో పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఆపై 2025 జూన్ 11న, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జరుగుతున్న జ్యుడీషియల్ కమిషన్ ముందు కేసీఆర్ హాజరయ్యారు. ఇలా చాలా అరుదుగానే కేసీఆర్ బయటకొస్తున్నారు.

## ట్రెండింగ్ లో ఉన్న వారి పేర్లు పెడుతున్నారు

తీసుకురావడంలో భాగంగా ఈ నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది. నగరంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా నామకరణం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.హైదరాబాద్‌ను టెక్ హబ్‌గా నిలపడంలో కీలకపాత్ర పోషించిన అంతర్జాతీయ సంస్థలు, వ్యాపారవేత్తలను గౌరవించేందుకు ప్రభుత్వం మరికొన్ని పేర్లను కూడా పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా ఓ ప్రధాన మార్గానికి 'గూగుల్ స్ట్రీట్' అని, మరికొన్నింటికి 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' అని పేర్లు పెట్టే యోచనలో ఉంది. ఇప్పటికే రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతున్న 100 మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టాలని నిర?యించగా, అక్కడి ఇంటర్‌ఛేంజ్‌కు 'టాటా ఇంటర్‌ఛేంజ్' అని నామకరణం చేశారు.ప్రపంచ ప్రసిద్ధి చెందిన వ్యక్తులు, సంస్థల పేర్లను రోడ్లకు పెట్టడం వల్ల వారికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, అదే సమయంలో నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు లభిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## పారదర్శకంగా దర్యాప్తు జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలి

ఎంపీ గురుమూర్తి కోరారు. ఈ మేరక కేంద్ర విద్యాశాఖ, నైపుణ్య అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు లేఖ రాశారు. విద్యార్థినిలపై లెక్చరర్ల లైంగిక వేధింపుల అంశంలో జోక్యం చేసుకోవాలని విన్నవించారు. 'సంస్కృత విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయంలో బీఈడీ మొదటి సంవత్సరం విద్యార్థినిపై లెక్చరర్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ విద్యార్థినిపై తీవ్ర వేధింపులకు గురి చేయడంతో ఆమె చదువు మధ్యలోనే వదిలి వెళ్ళిపోయింది. ఈ అంశం నేపథ్యంలో బాధితురాలి ప్రాణాలకు హాని ఏర్పడింది. లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై పారదర్శకంగా దర్యాప్తు జరిపి , కఠిన చర్యలు తీసుకోవాలి.

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును ప్రశ్నిస్తున్న వారికి ఇదే సమాధానం

రెండు సంస్థల ఆధిపత్యం అంటూ కొందరు వాదనలు లేవనెత్తుతున్నారని, అయితే వాస్తవాలు వేరని ఆయన స్పష్టం చేశారు. ఈ రంగంలో పోటీని ప్రోత్సహించేందుకు, గుత్తాధిపత్యాన్ని నివారించేందుకు మంత్రి తీసుకుంటున్న 8 కీలక చర్యలను ఆయన పాయింట్ల వారీగా వివరించారు.

1. విమానయాన రంగంలో రెండు పెద్ద సంస్థల ఆధిపత్య ధోరణిని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టంగా తిరస్కరించారు. ఈ రంగం కేవలం రెండు పెద్ద సంస్థలపైనే ఆధారపడకూడదని ఆయన గట్టిగా విశ్వసిస్తున్నారు.

2. ప్రాంతీయ కనెక్టివిటీని పెంచే 'ఉడాన్' పథకం విస్తరణకు ఆయన అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనివల్ల మరిన్ని కొత్త మార్గాలు, విమానాశ్రయాలు అందుబాటులోకి వచ్చి, కొత్త విమానయాన సంస్థలు నిలదొక్కుకోవడానికి అవకాశం లభిస్తుంది. మార్కెట్‌లో గుత్తాధిపత్యాన్ని తగ్గించడానికి ఇది అతిపెద్ద చర్య.

4. భారత్‌కు మరిన్ని విమానయాన సంస్థలు కావాలి, ఉన్నవి తగ్గకూడదు అనే స్పష్టమైన సందేశాన్ని పరిశ్రమకు ఇస్తున్నారు. కొత్త సంస్థల రాకతో పోటీ పెరిగి, గుత్తాధిపత్య ధరలకు అడ్డుకట్ట పడుతుంది.

5. కొత్త ఆపరేటర్లు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా నియంత్రణ, విధానపరమైన సౌలభ్యాన్ని కల్పించేందుకు మద్దతిస్తున్నారు. పెద్ద సంస్థల ఆధిపత్యంలో చిన్నవి నలిగిపోకుండా చూస్తున్నారు.

6. దేశంలోనే మరిన్ని ఎంఆర్‌ఓ (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్) కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు. దీనివల్ల విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులు తగ్గి, స్వావలంబన పెరుగుతుంది.

## కేటీఆర్ ప్రస్తావన నా దగ్గర తెచ్చి నా నోరు పాడు చేయకండి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరీష్ రావు, కేటీఆర్‌ల మధ్య కనీసం మాటలు కూడా లేవని, వారి ప్రస్తావన తెచ్చి తన నోరు పాడు చేయవద్దని మీడియా ప్రతినిధులను కోరారు.పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక్క పార్లమెంట్ సీటు గెలవలేని పార్టీ గురించి తనను ప్రశ్నలు అడగవద్దని ఈ సందరరేగా మంత్రి అసహనం వ్యక్తం చేశారు. వారి గురించి మాట్లాడి సమయం వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి ఘాటుగా స్పందించారు.మరోవైపు, తెలంగాణ భవిష్యత్తు కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తోందని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని, ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ సమయంలో ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్ర పురోగతిపై తమ పూర్తి దృష్టి ఉందని గ్లోబల్ సమ్మిట్ వేదికగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తేల్చిచెప్పారు.

## పరకామణి నిందితుడిని హత్య చేయిస్తారేమో: బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు

తిరుమల పరకామణి కేసు వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారన్న అభియోగాలు ఎదుర్కొంటున్న జగన్‌కు పరకామణి దొంగతనం ఒక చిన్న తప్పేమోనని ఆయన ఎద్దేవా చేశారు. నిందితుడు రవికుమార్ స్వయంగా తాను పెద్ద తప్పు చేశానని ఒప్పుకున్నా, జగన్ మాత్రం అతడిని వెనకేసుకు రావడం విడ్డూరంగా ఉందని విమర్శించారు."రవికుమార్‌ను జగన్ ఎందుకు కాపాడుతున్నాడు? గతంలో ఆయన తిరుమలకు వెళ్లింది భక్తితో కాదు, రవికుమార్ వివాదాన్ని అడ్డం పెట్టుకుని దోచుకోవడానికే" అని బుద్దా వెంకన్న ఆరోపించారు. ఈ వ్యవహారంలో తాడేపల్లి ప్యాలెస్‌లో సెటిల్‌మెంట్ జరిగిందని, ఇప్పుడు తన విషయం బయటకు వస్తుందనే భయంతో రవికుమార్‌ను హత్య చేయిస్తారేమోనన్న అనుమానాలు కూడా ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. రవికుమార్ నుంచి ఎవరెవరు ఎంత ఆస్తులు రాయించుకున్నారో తేలాలని ఆయన డిమాండ్ చేశారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క

గవర్నర్ తోపాటు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, పలు దేశాల సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, 2 వేల మంది ప్రముఖ అతిథుల హాజరయ్యే ఈ రెండు రోజుల సమిట్‌కు అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాట్లు చేశారు.గ్లోబల్ సమ్మిట్ ప్రారంభానికి ముందు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడ ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను పరిశీలించి సూచనలు చేసారు. తెలంగాణ ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం అందించే సహకారం, విజన్ 2047 లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రణాళికపై సీఎం రేవంత్‌రెడ్డి మరికొద్దిసేపట్లో ఈ సమావేశంలో వివరించనున్నారు.'నేటి అవసరాలు తీర్చి..పేదల సంక్షేమం కూర్చి ఇదే అదుతేం అని మేం సరిపెట్టలేదు. స్వతంత్ర భారత ప్రయాణం వందేళ్ల మైలురాయికి చేరే సందరరే 2047 నాటికి మన తెలంగాణ ఎట్లుండాలి.. ఎక్కడ ఉండాలో లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేశాం. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు మేం ప్రాణం పోశాం. ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీసౌండ్ చేసేలా ప్రణాళికలు రూపొందించాం. భారత దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశాం. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క. నిన్నటి వరకు ఒక లెక్కం. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క.నిన్న, నేడు, రేపు..మీ ఆశీర్వాదమే నా ఆయుధం. మీ ప్రేమాభిమానాలే నాకు సర్వం. మీ సహకారమే నాకు సమస్తం. తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకుం ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకుం తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదు'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆదివారంతో రెండేళ్లు పూర్తయిన సందరరేగా 'ఎక్స్'వేదికగా రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలన శుభాకాంక్షలు తెలియజేస్తూ సీఎం తన సందేశం ఇచ్చారు.'జాతి కోసం, జనహితం కోసం గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలిం. గొప్ప కార్యాలు చేయాలంటేం మహా సంకల్పం కావాలిం. సరిగ్గా రెండేళ్ల కింద నాకు ఆ ధైర్యం ఇచ్చిం తమ ఓటుతో గెలుపు సంకల్పాన్ని ఇచ్చిం నిండు మనస్సుతో ఆశీర్వదించిన నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు'అని సీఎం అన్నారు. రెండేళ్ల ప్రస్థానంలోం అనునిత్యం అహర్నిశలు అవనిపై తెలంగాణను శిఖరాగ్రాన నిలిపేందుకు తపనతో శ్రమించినట్టు తన సందేశంలో తెలిపారు. గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశామని సీఎం రేవంత్ ఆ ట్వీట్‌లో వెల్లడించారు. 'రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతు ఇచ్చి అదానీ, అంబానీలాగా వ్యాపారరంగంలో నిలబెట్టాం'అని పేర్కొన్నారు. బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్షలను కుల లెక్కలతో కొత్త మలుపులు తిప్పామని, వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకత చేశామన్నారు.చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశామని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం మూల సిద్ధాంతంగా ముందుకు సాగుతున్నామన్నారు. 'జయ జయహే తెలంగాణ'అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చినట్టు గుర్తు చేశారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500 కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. వరి ఉత్పత్తి, శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నిర్మూలనలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, త్వరలోనే విద్య, వైద్య రంగాల్లోనూ ఇదే స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నిన్న నల్లగొండ జిల్లా దేవరకొండలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా, ఆయన కుటుంబంపైనా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పులపాలు చేసింది. తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు రాష్ట్రాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్‌కు కేటీఆరే అతిపెద్ద గుదిబండ. ఆయన ఉన్నంతకాలం ఆ పార్టీని ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు" అని వ్యాఖ్యానించారు. గతంలో మంత్రులను సైతం ఇంట్లోకి రానివ్వని కేసీఆర్, ఇప్పుడు ఇద్దరు సర్పంచ్‌లను పక్కన పెట్టుకుని మంచి రోజులు వస్తాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. తాము ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లో ఓట్లు అడుగుతామని, బీఆర్ఎస్ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చిన చోట మాత్రమే ఓట్లు అడగాలని అన్నారు. తమ ప్రభుత్వం రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోందని తెలిపారు.నల్లగొండ జిల్లాకు జీవనాడి అయిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాము పనులు ప్రారంభిస్తే ప్రమాదం జరిగినప్పుడు కేసీఆర్, హరీశ్ రావు ఆనందపడ్డారని మండిపడ్డారు.

## ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం.. మా కుటుంబానికి మీరు కొండంత బలం

కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేశ్ కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను. రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ, ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డల్లాస్ లో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంత పెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు .అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సాహం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడవనివ్వలేదు, మైక్ లాక్కున్నారు, స్టూల్ లాక్కున్నారు. అయినా మన వాళ్లు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో, అదే విధంగా ఈ రోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేశ్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్ లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే.

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్ కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

చంద్రబాబు దార్శనిక నాయకుడు

చంద్రబాబు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా, ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం.. మన నాయకుడు చంద్రబాబు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతం కాదు.. కార్యకర్తలే టీడీపీకి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్.కార్యకర్తల త్యాగాలను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్ లో అండగా నిలబడిన మంజుల రెడ్డికే మీ లోకేశ్ అండ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. జై తెలుగుదేశం అని అన్నందుకు విజయవాడలో గాంధీ గారు కంటిచూపు పోగొట్టుకున్నారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో మీకు తెలుసు. ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తే పశ్చాత్తాపం చెందుతుంటే... జగన్ ఇంకా వెనకేసుకొస్తున్నారు

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరకామణి కేసులో అసలు ఎవరిని రక్షించడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. ఈ కేసు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, ఫిర్యాదుదారుడైన సీఐ సతీష్ కుమార్ మరణంపై కూడా విచారణ కొనసాగుతోందని, త్వరలోనే అన్ని నిజాలు బయటకు వస్తాయని స్పష్టం చేశారు.గతంలో చేసిన పాపాలే నేడు వైసీపీని వెంటాడుతున్నాయని, వాటి నుంచి బయటపడేందుకు జగన్ ఆపసోపాలు పడుతున్నారని రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. జీవితాంతం సీఎంగా ఉంటానని, తన ఫొటో ఇంట్లో పెట్టుకోమని చెప్పిన జగన్‌కు ప్రజలు ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. అలాంటి వ్యక్తి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను విమర్శించడం సిగ్గుచేటని మండిపడ్డారు.

గంజాయి, డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం

జగన్ హయాంలో పదేళ్ల చిన్నారుల నుంచి వృద్ధుల వరకు గంజాయి, డ్రగ్స్‌కు బానిసలయ్యారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖకు చెందిన గంజాయి సరఫరాదారు పులగం కొండారెడ్డిని సైతం జగన్ సమర్థించడం దారుణమన్నారు. "ఇంజినీరింగ్ విద్యార్థులకు, చిన్న పిల్లలకు డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లు కూడా జగన్ దృష్టిలో అమాయకులేనా? సొంత బాబాయ్‌ని చంపిన వారిని వెనకేసుకొచ్చిన చరిత్ర ఆయనది" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. యువత భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం 'ఈగల్' అనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిందని, రౌడీషీటర్లు, డ్రగ్స్ సరఫరాదారులపై ఉక్కుపాదం మోపుతోందని తెలిపారు. లిక్కర్ స్కాంలో జగన్ పాత్ర ఉందని ఆరోపించిన ఆయన, ఈ కేసులో రాజ్ కసిరెడ్డి, చెవిరెడ్డి లాంటి వారు అరెస్టయ్యారని, ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

'బ్రాండ్ సీబీఎన్'తో దూసుకెళుతున్న రాష్ట్రం

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిని పరిశ్రమలు పారిపోయాయని, నేడు 'బ్రాండ్ సీబీఎన్' నినాదంతో రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ల కృషితో రాష్ట్రం 2047 విజన్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు."కడప స్టీల్ ప్లాంట్ కలను సాకారం చేస్తున్నాం. కర్నూలును డ్రోన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నాం. ఓర్వకల్లు సెజ్‌లో రిలయన్స్ పెట్టుబడులు పెడుతోంది. కొప్పర్తి సెజ్‌ను రూ.1000-1500 కోట్లతో ఆధునికీకరిస్తున్నాం. వైసీపీ నాశనం చేసిన బ్రాండ్ ఇమేజ్‌ను కూటమి ప్రభుత్వం తిరిగి నిలబెడుతోంది" అని వివరించారు. అమరావతిలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, పోలవరం పనులను 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. రాజకీయ ప్రమేయం లేకుండా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తూ నాణ్యమైన యూనిఫాం, బ్యాగులు, భోజనం అందిస్తున్నామని, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చూస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.లోక్ సభలో వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై చర్చను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందరరేగా మాట్లాడిన మోడీ వందేమాతరం.. స్వాతంత్ర్య పోరాటంలో భారతీయుల గొంతు అని వందేమాతరం గీతంపై చర్చ చేపట్టినందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. వందేమాతర గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ఊపిరిగా నిలిచిందని, భారతదేశాన్ని బానిసత్వ సంకెళ్ల నుంచి విముక్తి కల్పించేందుకు నినదించిన గీతం వందేమాతరం అన్నారు. అలాంటి కోట్ల మందికి స్ఫూర్తి నింపిన ఈ గీతంపై చర్చ జరపడం మనందరి అదృష్టం అని, ఈ చర్చలో పాల్గొనడం నాకు గర్వకారణం అన్నారు. బకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం దేశానికి పునరుజ్జీవాన్నిచ్చిందని 'గాడ్ సేవ్ ద క్వీన్' గీతంతో భారత్‌ను బ్రిటీష్ వారు మనల్ని అణచివేశారు. ఈ గాడ్ సేవ్ ద క్వీన్ గీతానికి పోటీగా వందేమాతరం గర్వంగా నిలబడిందన్నారు. జననీ జన్మభూమిశ్చ అన్న రాముడి మాటలకు మరో రూపం వందేమాతరం అన్నారు.కాంగ్రెస్ పై ఫైర్:ఈ చర్చ సందరరేగా కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోడీ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ వందేమాతరంపై కాంప్రమైజ్ అయిందని ముస్లిం లీగ్ ముందు కాంగ్రెస్ లొంగిపోయిందని ధ్వజమెత్తారు. సామాజిక సామరస్యం పేరుతో జవహర్ లాల్ నెహ్రూ వందేమాతరాన్ని ముక్కలు ముక్కలు చేశారని, కాంగ్రెస్ ఇప్పటికీ వందేమాతరాన్ని అవమానిస్తోందని ఆరోపించారు. వందేమాతరానికి ద్రోహం చేశారని ధ్వజమెత్తారు.

# సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాలకూ తూట్లు

ఓ అనామక సంస్థకు రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అడ్డగోలుగా కాంట్రాక్టులు కట్టబెడుతుండటం నివ్వెర పరుస్తోంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని లాభాపేక్ష లేకుండా సేవా దృక్ఫథంతో ముందుకొస్తున్న, స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన సంస్థలను పక్కనపెట్టి.. టీడీపీ డాక్టర్స్ విభాగంలోని పవన్‌కు చెందిన 'భవ్య' అనే ఎలాంటి అనుభవం లేని సంస్థకు ప్రజల ప్రాణ, ఆరోగ్య రక్షణ కోసం తీసుకొచ్చిన 108, 104ల నిర్వహణ కాంట్రాక్ట్‌ను అప్పగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అంతటితో ఆగకుండా బరితెగించి ఇతరత్రా శాఖల్లో సైతం కాంట్రాక్టులు అప్పనంగా కట్టబెట్టి.. మీకింత%--%మాకింత అంటూ కమీషన్లు దండుకుంటున్నారని స్పష్టమవుతోంది. పశు సంవర్ధక శాఖలో పశు సంచార వైద్య సేవలు, ఏపీ జెన్‌కో ఆస్పత్రుల నిర్వహణ, తదితర కాంట్రాక్టుల ద్వారా ఊరూ, పేరు లేని సంస్థకు ఏకంగా రూ.3,025 కోట్ల విలువైన కాంట్రాక్టులు అప్పగించడం దుమారం రేపుతోంది. తద్వారా ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకోవడానికి ప్రభుత్వ పెద్దలు కాంట్రాక్టులను ఓ సాధనంగా మలుచుకున్నారనడానికి ఈ వ్యవహారమే ఓ ఉదాహరణ. గతేడాది చంద్రబాబు గద్దెనెక్కిన వెంటనే తస్మదీయ కాంట్రాక్టర్‌లకు పొగపెట్టారు. గడువు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్‌లే పనులు వదులుకుని వెళ్లిపోయేలా వేధింపులకు దిగారు. దీంతో 104 మొబైల్ మెడికల్ యూనిట్స్ (ఎంఎంయూ), 108 నిర్వహణ కాలపరిమితి 2027 వరకూ ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ ఎంవోయూను రద్దు చేసుకున్నారు. అనంతరం భవ్య హెల్త్ సర్వీసెస్‌కు ఈ కాంట్రాక్ట్‌ను కట్టబెట్టడం కోసం పక్కా ప్రణాళికతో నిబంధనలు రూపొందించి టెండర్ పిలిచారు. ఈ సంస్థకు అత్యవసర వైద్య సేవల నిర్వహణలో అనుభవం లేకపోవడంతో నిబంధనలు మార్చేశారు. సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అత్యవసర వైద్య సేవల కల్పన కోసం టెండర్‌లు పిలిచినప్పుడు అంబులెన్స్‌లు /ఎంఎంయూ /తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్‌లు, ఇతర సంచార వైద్య సేవల్లో అనుభవం ఉన్న సంస్థలకు ప్రాధాన్యం ఇచ్చేలా నిబంధనలు ఉంటాయి.భవ్యకు మొబైల్ వెటర్నరీ అంబులెన్స్‌లు నిర్వహించిన అనుభవం ఉందనే కారణంతో ఈ నిబంధనను టెండర్ మార్గదర్శకాల్లో చేర్చారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) మార్గదర్శకాలకు తూట్లు పొడిచారు. టెండర్ నిబంధనలన్నింటినీ భవ్యకు అనుకూలంగా మార్చేశారు. దీంతో టెండర్‌లలో పాల్గొన్నా ఏదో ఒక సాకుతో బిడ్‌లను తిరస్కరిస్తారని గ్రహించడంతో దేశంలో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ సంస్థలు కనీసం బిడ్‌లు కూడా వేయలేదు. దీంతో ప్రభుత్వ పెద్దలు విజయవంతంగా భవ్యకు కాంట్రాక్ట్‌ను కట్టబెట్టేశారు. ఐదేళ్ల కాల పరిమితితో 731 అంబులెన్స్‌ల నిర్వహణను రూ.1,100 కోట్లతో, 904 ఎంఎంయూలాకు రూ.675 కోట్లు, ఎంఎంయూల్లో వైద్య పరీక్షలకు రూ.810 కోట్లు, కాల్ సెంటర్ నిర్వహణకు రూ.129 కోట్ల చొప్పున మొత్తం రూ.2,714 కోట్ల కాంట్రాక్ట్‌ను భవ్య కైవసం చేసుకుంది. ఎంఎంయూల్లో వైద్య పరీక్షల నిర్వహణకు వైద్య శాఖ పైలెట్ నిర్వహిస్తోంది. త్వరలో వైద్య పరీక్షలు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్ఎమ్‌జీలు

ఇజ్రాయెల్ రక్షణ సంస్థ సిద్ధమవుతోంది. ఇరుదేశాల మధ్య కుదిరిన రక్షణ ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్‌కి చెందిన సంస్థ భారత్‌కు లైట్ మెషిన్ గన్స్ సరఫరా చేయడానికి రెడీ అయ్యింది. ఈ సరఫరా 2026 ఆరంభం నుంచి మొదలుకానుంది. వచ్చే ఏడాది ప్రారంభం నుండి 40,000 లైట్ మెషిన్ గన్స్ (ఎల్ ఎంజీ) మొదటి బ్యాచ్ ను భారతదేశానికి పంపిణీ చేయడం ప్రారంభిస్తుందని ఇజ్రాయెల్ ప్రధాన రక్షణ సంస్థ తెలిపింది.ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) సీఈవో షుకీ స్వార్ట్జ్ మాట్లాడుతూ భారతదేశంలో పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్లు వంటి ఆయుధాల అమ్మకంపై భారత హెూం మంత్రిత్వ శాఖకు చెందిన అనేక ఏజెన్సీలతో కలిసి పనిచేస్తామని తెలిపారు."మేము ప్రస్తుతం మూడు పెద్ద కార్యక్రమాలలో పాల్గొంటున్నాము. మొదటిది గత సంవత్సరం సంతకం చేసిన 40 వేల లైట్ మెషిన్ గన్ల ఒప్పందం. మేము అన్ని పరీక్షలు, ప్రభుత్వ దర్యాప్తులను పూర్తి చేశాం. ఉత్పత్తి చేయడానికి మాకు లైసెన్స్ వచ్చింది. మేము సంవత్సరం ప్రారంభంలో మొదటి సరుకును పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నాం' అని తెలిపారు. లైట్ మెషీన్ గన్స్ సరఫరా ఐదేళ్ల పాటు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతకంటే త్వరగా సరఫరా చేయగలనని, అయితే మొదటి లాట్ సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేసే అవకాశం ఉందన్నారు. కార్బైన్ కోసం టెండర్ అని చెప్పారు. ఇందులో కంపెనీ రెండో అత్యధిక బిడ్ వేలం వేయగా, 'భారత్ ఫోర్జ్' ప్రధాన బిడ్డర్‌గా నిలిచింది. మేము ఈ ఒప్పందంలో 40 శాతం సరఫరా చేయాలనుకుంటున్నాము. మేము ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు దశలో ఉన్నాం. ఇది ఈ సంవత్సరం చివరి నాటికి లేదా వచ్చే సంవత్సరం ప్రారంభంలో పూర్తవుతుందని నేను భావిస్తున్నాను.సీక్యూబీ కార్బైన్‌లో 60 శాతం భారత్ ఫోర్జ్ సరఫరా చేయనుంది, మిగిలిన 40 శాతం (1,70,000 యూనిట్లు) అదానీ గ్రూప్ కంపెనీ పీఎల్ఆర్ సిస్టమ్స్ సరఫరా చేస్తుంది' అని స్పష్టం చేశారు. అర్బెల్ టెక్నాలజీ గురించి స్వార్ట్జ్ మాట్లాడుతూ, ' ఇది కంప్యూటరైజ్డ్ ఆయుధ వ్యవస్థ, దీనిలో ఒక సైనికుడు సరైన లక్ష్యంలో ఉన్నప్పుడు సంక్లిష్టమైన అల్గోరిథం గుర్తిస్తుంది మరియు ఆపై గొప్ప వేగం మరియు ఖచ్చితత్వంతో కాల్పులు జరుపుతుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో భారతదేశాన్ని అనుసంధానించడంపై ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి' అని పేర్కొన్నారు."అర్బెల్ టెక్నాలజీని అవలంబించడానికి మేము వివిధ ఏజెన్సీలతో ప్రారంభ చర్చలు జరుపుతున్నాం వారు దానిని తీసుకోవాలని నిర్ణయించుకున్న తర్వాత, మేము దానిని ఇజ్రాయెల్‌తో పాటు భారతదేశంలో సంయుక్తంగా తయారు చేసి సరఫరా చేస్తాం పిఎల్ఆర్ సిస్టమ్స్ భారతదేశంలో ఈ సహ-ఉత్పత్తిని నిర్వహిస్తుంది' అని తెలిపారు.

ఎందుకు ఇది ముఖ్యమైంది?

భారత రక్షణ సామర్థ్యం పెరుగుతుంది: కొత్త తరం **LMG**లు సైనికులకు అధునాతన ఫైర్‌పవర్ అందిస్తాయి.

ఇజ్రాయెల్-భారత్ రక్షణ సంబంధాలు బలపడుతున్నాయి: ఇజ్రాయెల్ ఇప్పటికే భారత్‌కు డ్రోన్లు, రాడార్లు ఇతర రక్షణ సాంకేతికతలు అందిస్తోంది.

అఖండ భూమి
మంగళవారం 09-12-2025

## ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది, సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవలి




**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** పోస్టల్ బ్యాలెట్ ను ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది, సర్వీస్ ఓటర్లు ఉపయోగించుకోవలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు . టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు ఎన్నికల విధులు నిర్వహించేవారు,సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చే వారిని ప్రశాంతమైన వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నక్షత్రలో అంతా అన్ లిమిటె డే

-బిర్యానీ అన్ లిమిటెడ్ -రోడ్డు కబ్జా అన్ లిమిటే..

-సగం రోడ్డును ఆక్రమించి ప్రకటన బోర్డు ఏర్పాటు..

-ఎవరు ఏమి చేయలేరనే ధీమాతో..

-రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోరు..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం యోగేశ్వర్ కాలనీ ఎదురుగా ఉన్న నక్షత్ర అన్లిమిటెడ్ బిర్యాని పాయింట్ యజమాని దర్జాగా సగం వరకు ప్రధాన రోడ్డును ఆక్రమించి ప్రకటన బోర్డును ఏర్పాటు చేయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా మునిసిపల్, ట్రాఫిక్ అధికారులు పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రక్కనే బైక్ మెకానిక్ షాప్ యజమాని రోడ్డుపై వాహనాలు నిలిపి ఉంచడంతో ప్రధాన రోడ్డు మరింత ఇరుకుగా మారింది. సాయంత్రం స్కూల్ బస్సు, బైకులు, కార్లు, ఆర్టీసీ బస్సులతో విపరీతంగా రద్దీగా ఉంటుంది. నక్షత్ర బిర్యానీ పాయింట్, బైక్ మెకానిక్ యజమానులను ప్రకటన బోర్డులు, బైకులను రోడ్డుపై పెట్టనివ్వకుండా మున్సిపల్, సంబంధిత పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టాలని వాహనదారులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు సంఘీభావం తెలపాలి....

టిపిసిసి కార్యదర్శులు జనగాం, పల్లెల పిలుపు...




**ఆలేరు డిసెంబర్ 8. (అఖండభూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శులు జనగాం ఉపేందర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్ లు ప్రజలను కోరారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, 2 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్ పంపిణీ, రైతులు పండించిన పంటలకు గిత్తుబాటు ధర, నిరుద్యోగ నిర్మూలనకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఇప్పటికే అనేక నియమకాలు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు గుర్తు చేశారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోండ్రాజు వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ శ్రీకాంత్, ఎగ్గిడి శ్రీశైలం, బండి నాగయ్య, నాగిల్ల కరుణాకర్ రెడ్డి, ఎండి బాబా, తదితరులు పాల్గొన్నారు....

## అవినీతిరహిత గ్రామాల అభివృద్ధి టిఆర్పి లక్ష్యం

ఎమ్మెల్సీ చింతపండు నవీన్....

**ఆలేరు డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** బీసీలకు రాజ్యాధికారం కోసం ఏర్పాటుచేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ గ్రామాలలో అవినీతి రహిత పాలన అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో పీఆర్పీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాటూరి నవీన్ కు మద్దతుగా భారీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సుధగాని హరి శంకర్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజు లు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి పల్లి గ్రామపంచాయతీ బ్యాటు గుర్తుకే మన ఓటులిమలవత్ రమేష్ నాయక్

గ్రామంపై పూర్తి అవగాహన కలిగిన నాయకుడు





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నాకు అవకాశం వచ్చింది.. ఆశీర్వదించండి.. మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిలి మలవత్ రమేష్ నాయక్ గ్రామ ప్రజలను అభ్యర్థించారు. అనుభవం ఉన్న నాయకునిగా పంచాయతీ వ్యవస్థ పై తెలిసిన వ్యక్తిగా గ్రామ అభివృద్ధి కొరకు ముందడుగు వేయాలనే సంకల్పం తో ఉన్నాను. గ్రామ ప్రజలు ఆశీర్వాదం ఉండాలని.. బ్యాట్ గుర్తుకు మన ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో స్థానిక నాయకులతో పాటు మహిళలతో కలిసి ఉధృతంగా ఇంటింటి వాడ వాడ ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు, మిత్రులు ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను.మీ ప్రేమే నాకు బలంగా,మార్గదర్శకంగా ఉంటుందని భావిస్తున్నాను.లి జాతీయ విభేదాలు లేకుండా అందర్నీ సమానంగా ప్రతి ఒక్కరినీ ఆత్మ గౌరవంగా సమాజ సేవకు ముందుకు తీసుకెళ్తానని చెప్తున్నాను సిసి రోడ్లు గుడిగట్టిస్తాను డ్రైనేజీలు వీధిలైట్లు చేయిస్తాను హామీ ఇచ్చారు మరియు కార్యకర్తలు వంశీ అజయ్ రాజు శంకర్ జీవన్ రెడ్డి సేవియా నవీన్ రెడ్డి సత్య వెంకటేష్ తావూరియా లింగం

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ విజయ నర్సింగ్ హెూమ్‌లో శిశువు మృతి ఆసుపత్రి నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు...

**పాల్వంచ, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** పాల్వంచలోని విజయ నర్సింగ్ హెూమ్‌లో శిశువు మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నవంబర్ 26న జరిగిన ఈ ఘటనపై బాధిత కుటుంబం ఆసుపత్రి వైద్యురాలు మరియు సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపిస్తూ న్యాయం కోరుతోంది. బాధితురాలు గిరిజన మహిళ కావడంతో ఈ ఘటన స్థానికంగా మరింత చర్చనీయాంశమైంది.విచారణ అధికారిని చూసి వైద్యురాలి వెళ్లిపోవడం అనుమానాస్పదం మీడియా కథనాల నేపథ్యంలో పాల్వంచ డిప్యూటీ డీఎం %డ% ఎచ్ఓ డా. జయలక్ష్మి ఆసుపత్రికి విచారణకు వెళ్లగా,ఆమెను చూసిన వెంటనే ప్రధాన వైద్యురాలు ఆసుపత్రి ప్రాంగణాన్ని విడిచిపెట్టడం సందేహాలకు తావిచ్చింది. అదే సమయంలో, ముఖ్యమైన పేషెంట్ కేస్‌షీట్ ఆసుపత్రిలో లభించకపోవడం విచారణను మరింత సంక్లిష్టం చేసింది.అధికారులు కోరిన రికార్డులు, వివరాలను కూడా యాజమాన్యం అందించకపోవడం, సిబ్బంది తటపటాయించినట్టు వ్యవహరించడం విచారణకు ఆటంకం కలిగించింది.బాధితురాలిపై ఒత్తిడి%గొ% సీక్రెట్ వీడియోతో తప్పును కప్పిపుచ్చే ప్రయత్నమా?బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం,ఆసుపత్రి సిబ్బంది ఒక లాయర్ తరహాలో బాధితురాలికి, "జరిగిపోయింది జరిగిపోయింది బిడ్డ తిరిగిరాదు మీ వాళ్లు అనవసరంగా గొడవ చేస్తున్నారు" అని



కౌన్సెలింగ్ చేసినట్టు ఆరోపించారు. ఈ సంభాషణను రహస్యంగా వీడియో రికార్డ్ చేసి, దానిని "మా తప్పు లేదు" అని చూపించుకోవడానికి ఆసుపత్రి ఉపయోగిస్తున్నట్లు కుటుంబం ఆరోపిస్తోంది.

**రికార్డుల్లో తారుమార్లు వైద్య విధానాల్లో తీవ్రమైన లోపాలు**

**విచారణలో వెలుగులోకి వస్తున్న ప్రధాన అంశాలు**

ఆపరేషన్‌కు ముందు అవసరమైన పాతోగ్రామ్ వంటి కీలక పరీక్షలు చేయకపోవడం,ఘటన సమయంలో డ్యూటీ డాక్టర్లు అందుబాటులో లేకపోవడం ఆసుపత్రి రికార్డుల్లో మార్పులు జరిగినట్లు అనుమానాలు. విచారణ అధికారిని అడిగిన ప్రశ్నలకు సిబ్బంది స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడం ఈ పరిస్థితులన్నీ కలిపి చూస్తే, ఆసుపత్రి నిర్లక్ష్యం,రికార్డు లోపాలు, అలాగే తప్పిదాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు ఉన్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి.అధికారుల పూర్తి నివేదిక కోసం ప్రజల ఎదురు చూపు విచారణ అనంతరం "పూర్తి వివరాలు తర్వాత వెల్లడిస్తాం" అని తెలిపిన అధికారులు, ఇప్పటి వరకు సంఘటనపై తుది నివేదిక విడుదల చేయకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఆసుపత్రి డాక్టర్ భర్త ప్రెస్ మీట్ పెట్టడం ఘటనపై గందరగోళాన్ని మరింత పెంచింది.బాధిత కుటుంబం, స్థానిక నేతలు, గిరిజన సంఘాలు ఆసుపత్రి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ను కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన సింధుజను సన్మానించిన జిల్లా అర్చరీ సంఘం అధ్యక్షుడు తిరుమల్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ. రాష్ట్రస్థాయి అసోసియేషన్ అర్చరీ సీనియర్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి కదిరె సింధుజను సోమవారం కామారెడ్డి జిల్లా అర్చరి అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ గౌడ్ సన్మానించారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్స్ రికర్వు రౌండ్ విభాగంలో సింధుజ ప్రతిభ చూపి మొదటి స్థానం సాధించింది అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అర్చరీ సంఘం అధ్యక్షుడు కామినేని అనిల్ కుమార్ సైతం అభినందించారు. డిసెంబర్ 10 నుంచి 19 వరకు హైదరాబాదులో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావటం హర్షనీయమన్నారు. రాష్ట్రస్థాయి బంగారు పతకం రావటానికి కృషి చేసిన కోచర్ ప్రతాప్ దాస్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కదిరి మోహన్ రెడ్డి, గంగాధర్, నిజాంబాద్ జిల్లా అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగారాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అరూరు సర్పంచ్ అభ్యర్థికి వార్డు మెంబర్లకు ప్రచారం నిర్వహించిన, తుమ్మల నరసయ్య సేవా సమితి, అఖిలపక్షం



**వలిగొండ డిసెంబర్ 8.( అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో రెండో వార్డ్ మెంబర్ ఆవుల అంజయ్య, మరియు మూడో వార్డు మెంబర్ కళ్లెం బాల శంకర్ కు మద్దతుగా ప్రచారం చేసిన తుమ్మల నరసయ్య సేవాసమితి జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల మధు తుమ్మల కరుణాకర్ రెడ్డి, తుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర మహిళ ఎరుకల సంఘం అధ్యక్షురాలు బొరుగుల భాగ్యమ్మ, వలిగొండ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, జీనుకాల ధనయ్య, కళ్లెం కైలాష్, జీనుకాల ఉదేశ్, కళ్లెం ఉదయ్,దామెర నరసింహ చారి,కళ్లెం వీరాస్వామి, పెద్ద సంఖ్యలో మహిళలు యువకులు ప్రచారం నిర్వహించారు...

# ఎన్ఫోర్స్మెంట్ కు అప్పగించాం

-గత కమిషనర్ నోటీసులు జారీ..

-ప్రస్తుత కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ కు అప్పగింత..

-మున్సిపల్ లో జరుగుతున్న కొత్త వింత..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్: 08 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పట్టణం 25వ వార్డు క్లాసిక్ ఫంక్షన్ హాల్ ప్రక్కన ఇంటి యజమాని టి ఎస్ బి పాస్ లో రెసిడెన్స్ కు అనుమతి తీసుకొని అనుమతికి విరుద్ధంగా గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు సెట్ బ్యాక్ లేకుండా రెండంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేశాడు. టౌన్ ప్లానింగ్ అధికారులు తీసుకున్న అనుమతుల ప్రకారం నిర్మాణం చేస్తున్నారా అని పర్యవేక్షించవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు మొద్దు నిద్రను అవలంబిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేస్తున్నారని పత్రికల్లో రావడంతో గత మున్సిపల్ కమిషనర్ రాజు నోటీసులు జారీ చేశారు. చర్యలు చేపట్టవలసిన ప్రస్తుత కమిషనర్ రవిబాబు ఇన్ఫోర్మెంట్ కు అప్పగించాం వాళ్లే చూసుకుంటారని సమాధానం ఇవ్వడం గమనార్హం.

**పూర్తి బాధ్యత ఇవ్వలేదు**

అనుమతికి విరుద్ధంగా సెట్ బ్యాంక్ లేకుండా, రెసిడెన్స్ కు అనుమతి తీసుకొని కమర్షియల్ భవన నిర్మాణం చేశారని కమిషనర్ రవి బాబుకు వివరణ కోరగా ఎన్ఫోర్స్మెంట్ కు అప్పగించాం, వాళ్లే చూసుకుంటారు, నాకు మున్సిపల్ కమిషనర్ గా పూర్తి బాధ్యతలు అప్పగించలేదని సమాధానం.

**ఇంచార్జ్ కమిషనర్ రవిబాబు తాత్కాలిక మేనా**

రవిబాబు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి ఆరు రోజులైనా పూర్తి బాధ్యతలు ఇవ్వకపోవడంపై తాత్కాలిక మేనా అని మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకవేళ కమిషనర్ గా కొనసాగించాలనుకుంటే ఇప్పటివరకు పూర్తి బాధ్యతలు అప్పగించేవారని, తాత్కాలికమే కావచ్చు అందుకనే పూర్తి బాధ్యతలను అప్పగించడం లేదని చర్చ జరుగుతుంది.

## అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

- భద్రాచలం ఎస్.ఎస్.పి చెక్ పోస్ట్ ను తనిఖి చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి




**భద్రాచలం, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం బ్రిడ్జి పాయింట్ నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి(స్టాటిక్ సర్వేలెయన్స్ టీం) చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు.చెక్ పోస్ట్ నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాధ్యతగా వ్యవహారించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ మరణం కమ్యూనిస్టు, ప్రజా సంఘాలకు తీరని లోటు

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నివాళులు...



**ఆలేరు డిసెంబర్ 8. (అఖండభూమి న్యూస్):** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభివృద్ధి కోసం తమ కుటుంబాన్ని అంకితం చేసిన డొంకెన లక్ష్మీ మరణం కమ్యూనిస్టు, ప్రజా సంఘాలకు తీరని లోటు అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు డొంకెన శ్రీహరి మాతృమూర్తి లక్ష్మి (90) మరణించిన విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన పార్టీ నాయకులతో కలిసి శ్రీహరి నివాసానికి వెళ్లి, ఆయన మాతృమూర్తి లక్ష్మి పార్థ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొంబై సంవత్సరాలకు పైబడిన వృద్ధాప్యంలోనూ తన పనులు తాను చేసుకుంటూ, గ్రామంలోని ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించే వారిని గుర్తు చేశారు. ఆమె సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకి విధేయురాలుగా ఉంటూ, పార్టీ పట్ల అంకితభావంతో, నిబద్ధత కలిగి, సమసమాజ నిర్మాణ లక్ష్యం కోసం నిరంతరం పరితపించే వారని తెలిపారు. ఆమె మరణం ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు విప్లవకారులకు తీరని లోటు అని అన్నారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై ప్రజా పోరాటాలను విస్తృతపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, నాయకురాళ్ళు పద్మ శశిరేఖ, బోయిని లక్ష్మి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా ప్రజాసంఘాల నాయకులు పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, చీరబోయిన కొమురయ్య, తమ్మడి అంజయ్య, వంగాల నరసింహారెడ్డి, నమిల స్వామి, ఆర్ ఉదయ్, బెతి నాగరాజు, మృతురాలి కుమారులు డొంకెల శ్రీహరి, మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు....

## మందుబాబులు తగ్గారు-పోలీసులు వదలరు

-నలుగురికి కలిపి 40 వేలు కోర్టు జరిమానా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్: 08 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పట్టణంలో ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలను నడిపిన నలుగురు వ్యక్తులు 1. చంద్రశేఖర్ (మామిడిపల్లి),2. అశోక్ (ఆర్మూర్),3. బాలరాజు గౌడ్ (ఆర్మూర్) 4. సంపత్ (తొర్లికొండ) లను పోలీసులు పట్టుకొని వారికి కౌన్సిలింగ్ చేసి ఆర్మూర్ కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ ఒక్కొక్కరికి పదివేల చొప్పున నలుగురికి కలిపి 40 వేలు జరిమానా విధించినట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే నూతన వెహికల్ చట్టం 2019 ప్రకారం భారీగా జరిమానాలు పెంచడం జరిగిందని, జరిమానా తో పాటు జైలు శిక్ష ఉంటుందని, మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపవద్దని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.

## గాంధీ హాస్పిటల్ భవనం పైనుండి పడి మరణించిన యాదాద్రి జిల్లా వాసి...



**యాదగిరిగుట్ట డిసెంబర్ 8 (అఖండభూమి న్యూస్):** సికింద్రాబాద్లోని గాంధీ హాస్పిటల్ పై నుండి ఓ వ్యక్తి దూకి మరణించడం తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి పెద్ద యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన నరేందర్ (37) అప్పుల బాధతో డిసెంబర్ ఒకటిన పురుగుల మందు తాగి గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. శనివారం తెల్లవారుజామున రెండు గంటలకు హాస్పిటల్ మూడవ అంతస్తు ఏఎంసీ వార్డు బాత్రూం కిటికీ నుండి దూకి మృతి చెందారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు....

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ప్రభుత్వ విప్ బీర్ల






**ఆత్మకూర్ ఎం డిసెంబర్ 8. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం ) మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని పల్లెర్ల, లింగరాజుపల్లి, రాఘవాపురం, పుల్లయిగూడెం. కూరెళ్ల. తుక్కాపురం. రహీంఖాన్ పేట, కప్రాయపల్లి, మోదుగుబాయిగూడెం, టి రేపాక, పోతిరెడ్డి పల్లి, పల్లెపహేడ్, కొరటికల్, మురిపిరాల, ఆత్మకూరు గ్రామలలో కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచ్ లు గా గెలిపించాలని ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన ప్రజలను కోరారు. గ్రామలలో బీఆర్ఎస్ పార్టీ భూమిలో కలిసిపోయిందని అన్నారు. గత పాలనలో కెసిఆర్ ప్రభుత్వం 100లకోట్ల ఆస్తులు దోచుకొని ధనిక రాష్ట్రాన్ని కాస్త దివాలా రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను తిప్పికొట్టేందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. సచ్చిపోయిన బి ఆర్ ఎస్ కు ఓట్లు వేస్తే గ్రామాల అభివృద్ధి కావన్నారు. బస్సు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు తన దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ప్రతి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి దీవెనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బరిలో నిలిచిన అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

మంగళవారం 09-12-2025

# దోమకొండలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం సందర్శించారు. ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుంటున్న విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత ఎన్నికల సిబ్బందితో మాట్లాడి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పారదర్శకంగా, సక్రమంగా కొనసాగుతున్న విధానం పై వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు %-% 2025 కోసం పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీ స్వీకరణ పై వివరాలు కామారెడ్డి జిల్లా పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు%-%2025 సందర్భంలో అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగం కల్పించే కార్యక్రమం పారదర్శకంగా, సక్రమంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.

మూడు దశల్లో జరుగుతున్న ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా పోస్టల్ బ్యాలెట్ ఫార్మ్‌ల పంపిణీ , స్వీకరణ వివరాలు

మండలాల వారీ వివరాలు:

1) మొదటి దశ మొత్తం 10 మండలాలు
పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్లు
(ఫార్మ్-14) పంపిణీ చేసినవి - 1714



ఎన్నికల సిబ్బంది నుండి అందిన
పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్లు - 107
భిక్నూర్ - 108
బిబిపేట్. - 159
దోమకొండ - 109
కామారెడ్డి - 398
మాచారెడ్డి - 183
పాల్వంచ. - 130
రాజంపేట. - 181
రామారెడ్డి - 31
సదాశివనగర్ - 270
తాడ్వాయి - 145

2) రెండో దశ మొత్తం 7 మండలాలు
ఫార్మ్-14
పంపిణీ. - 322
గాంధారి - 82
లింగంపేట. - 53
మొహమ్మద్
నగర్ -40
నాగిరెడ్డిపేట -40
నిజాంసాగర్ - 44
పిట్లం - 48
యల్లారెడ్డి - 15

3) మూడో దశ %-% మొత్తం 8 మండలాలు
ఫార్మ్-14
పంపిణీ - 325
బాన్సువాడ - 123
బిచ్కుంద - 25
బిర్కూర్ - 41
డొంగ్లీ - 61
జుక్కల్ - 11
మద్నూర్ - 21
నస్రుల్లాబాద్ -. 13
పెద్దకొడపగల్ - 30

గ్రాండ్ టోటల్ పంపిణీ చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫార్మ్‌లు: 2361

మొత్తం స్వీకరించిన పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్లు: 152 జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టామని, ప్రతి దశలో ఎన్నికల సిబ్బంది సకాలంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, %సశ్రీజూశీ% శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వచ్చే ఉపాధ్యాయులకు ప్రభుత్వ హెచ్చరిక....



**హైదరాబాద్ డిసెంబర్ 8. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు ప్రభుత్వం హెచ్చరిక ఇవ్వనుంది. గంట ఆలస్యమైతే ఆబ్సెంట్ ఎందుకు వేయాలంటూ మెసేజ్. ఎఫ్ ఆర్ ఎస్ ఆధారంగా మెసేజ్ పంచాలని భావిస్తున్న అధికారులు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమల్లో ఉన్న విధానాన్ని తెలంగాణలోనూ అమలు చేసేందుకు విద్యాశాఖ అధికారులు యోచిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఆరోగ్యంగా వచ్చేవారికి పాఠశాల విద్యాశాఖ అధికారులు షాక్ ఇవ్వనున్నారు. గంట ఆలస్యమైతే ఉపాధ్యాయులకు మెసేజ్ వెళ్లనుంది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో విద్యార్థులతో పాటు సిబ్బంది హాజరు కోసం ఫేషియల్ రిక్నగేషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్) ను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఎఫ్ ఆర్ ఎస్ అమలుమూలంగా పాఠశాలలకు రెగ్యులర్గా హాజరు కానీ మూడు విద్యార్థుల పేరెంట్స్, వారంలో ఎక్కువ రోజులు హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లవాడు పాఠశాల హాజరు కాలేదని తెలుపుతూ మెసేజ్లను పంపిస్తున్నారు. తాము రెగ్యులర్గా స్కూల్ రాకపోతే తల్లిదండ్రులకు మెసేజ్ వెళుతుండడంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. పాఠశాలల్లో ఎఫ్అర్ఎస్ ను అమలు చేయడం ప్రారంభించినప్పటి నుంచి ఇటు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల హాజార్ శాతం కూడా గణనీయంగా పెరిగిందని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం 70 నుండి 75% వరకు ఉంటుండగా టీచర్ల అటెండెన్స్ సుమారు 80 నుండి 80 శాతం వరకు ఉంటుందని చెప్పారు. విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకపోతే వారి తల్లిదండ్రులకు మెసేజ్లు పంపినట్లే పాఠశాల అనుమతి లేకుండా హాజరుకాను ఉపాధ్యాయులు కూడా మెసేజ్లు పంపించాలని విద్యాశాఖ అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు పాఠశాలలు ప్రారంభమైన తర్వాత గంటలోపుగా విద్యార్థులు హాజరు లేకపోతే వెంటనే ఆయా ఉపాధ్యాయులకు సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ల ద్వారా గాని, మండల విద్యాశాఖ అధికారి గాని ఎందుకు పాఠశాలకు హాజరు కాలేదని మెసేజ్ పంపే యోజనలో ఉన్నట్లు తాజా సమాచారం. తద్వారా ఆ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు పాఠశాలకు రాకపోవడానికి కారణం, సెలవు తీసుకున్నారా, ఆలస్యంగా వస్తామని అనుమతి తీసుకున్నారా, ఇతర కారణాల పై ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు తనకు వచ్చిన మెసేజ్కు ఇచ్చే సమాధానం ఆధారంగా ఉన్నత అధికారులు తీసుకుని ఉంటుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. కొందరు ఉపాధ్యాయులు సెలవు తీసుకోకుండా, అనుమతి తీసుకోకుండా పాఠశాలలకు హాజరు కాకుండా ఉండే పరిస్థితులు ఉంటున్న నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ ఉన్నదా అధికారులు ఇటువంటి నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. రాష్ట్రంలో 26,417 ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాల ఉండగా వాటిలో సుమారు 1,08 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు.

# నకిలీ బంగారం అమ్ముతున్న ముఠా ను అరెస్టు చేసిన సూర్యాపేట రూరల్ పోలీసులు

- నలుగురు నిందితుల అరెస్ట్.
- 12 లక్షల రూపాయల నగదు స్వాధీనం.
- 5 నకిలీ బిస్కెట్లు స్వాధీనం.

**సూర్యాపేట, డిసెంబర్ 08,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలు అరెస్టు వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తక్కువ ధరకు బంగారం వస్తుందంటే ఎవరూ నమ్మవద్దు తక్కువ దొరకు బంగారం రాదు అని గుర్తుంచుకోవాలి. ఎవరైనా తక్కువ ధరకు బంగారం ఇస్తానంటే అది నకిలీ బంగారం అని గుర్తించండి పోలీస్ వారికి సమాచారం అందించండి అని ప్రజలను ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ కేసు వివరాలు వెల్లడిస్తూ ఈనెల ఆరవ తేదీ హనుమకొండ కు చెందిన సూర్యనేని వెంకటేశ్వర రావు అనే వ్యక్తి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు నకిలీ బంగారంకు సంబంధించి మోసపోయినట్లు మొదటి నిందితుడు నాగేశ్వరరావు, నాలుగోవ నిందితుడు నరేష్, ఏడవ నిందితుడు అదినారాయణ, మూడవ నిందితుడు శ్రీనివాసరావు మరి కొంతమంది కలిసి నకిలీ బంగారం అంటగట్టి 12 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దీనిపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ఈరోజు సూర్యాపేట రూరల్ పోలీసులు బాలెంల గ్రామ శివారు ఖమ్మం జాతీయరహదారి ఫ్లై ఓవర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు కారులో, చుట్టుప్రక్కల ప్రాంతంలో అనుమానాస్పదంగా కనబడగా పోలీసు వారు గుర్తించి వారిని పట్టుబడి చేసే సమయంలో కారులో ఉన్న వ్యక్తులు పారిపోయారు, అక్కడ ఉన్న నలుగురు వ్యక్తులను పట్టుబడి చేయడం జరిగింది. వీరిని విచారించగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన ఇర్రి నరేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా, పల్నాడు జిల్లాకు చెందిన మేడి ఆదినారాయణ, యోగి రెడ్డి, పిట్ట నాగిరెడ్డిగా తెలపడం జరిగింది. కేసు వివరాల్లోకి వెళితే గత నెల 25వ తేదీన ఇర్రి నరేష్ కు సుధాకర్ అనే వ్యక్తి ఫోన్ చేసి తనకు తెలిసిన నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద బంగారం ఉంది అట్టి బంగారం తక్కువ ధరకు అమ్ముతాడు ఆ బంగారాన్ని మనం రూ.90 వేల అమ్మి పెడితే



కమిషన్ ఇస్తాడు అని చెప్పగా ఒప్పుకుని బంగారం చూడాలని నరేష్ తెలపగా 27వ తేదీన సూర్యాపేట పట్టణంలో హైటెక్ బస్టాండ్ వద్ద ఇర్రీ నరేష్, సుధాకర్ లు కలవడం జరిగినది, సుధాకర్ వెంట మరి కొంత మంది శ్రీనివాసరావు, చంద్ర ఆదినారాయణ వచ్చారు. వీరు అందరూ కలిసి బాలెంల గ్రామ శివారులో అరుణ టిఫిన్ సెంటర్ వెనుక ఇంట్లో నివాసం ఉంటున్న నాగేశ్వరరావు ఏ రాజారం అనే మొదటి నిందితుడి ఇంటికి వెళ్లినారు. అప్పుడు ఇంట్లో నాగేశ్వరరావు మరియు అతని తమ్ముడు బాల ఇద్దరు ఉన్నారు వారి వద్ద ఉన్న నకిలీ బంగారం బిల్లలు చూయించి ఇవి ఒక్కొక్కటి 20 గ్రాములు ఉన్నవి వీటిని అమ్మి పెడితే 10% కమిషన్ ఇస్తామని నరేష్ కు తెలపగా సులభంగా డబ్బులు వస్తాయని ఉద్దేశంతో నరేష్ బంగారం అమ్ముటకు ఒప్పుకుని కన్నయ్య అనే ఆటో డ్రైవర్ ను వారికి పరిచయం చేసి బంగారం తక్కువకు ధరకు ఉందని దానికి బిల్లులు ఉండవు అని తెలిపినారు. నరేష్ కు ఇది నకిలీ బంగారం అని తెలిసినప్పటికీ కన్నయ్యకు అసలు బంగారం అని తెలిపి 90 వేలకు అమ్మితే మనకు 10 శాతం కమిషన్ వస్తుందని తెలిపినాడు. కన్నయ్య అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో ప్రయాణిస్తున్న హనుమకొండకు చెందిన వెంకటేశ్వరరావు మరియు లీలా అనే వారికి తక్కువ ధరకు అనగా తులం 90 వేల రూపాయలకు వస్తుందని చెప్పిగా నమ్మిన



వెంకటేశ్వరరావు బంగారం తీసుకోవడానికి ఒప్పుకుంటాడు. ఈనెల 6వ తేదీన మూడు గంటల సమయంలో వెంకటేశ్వరరావు, లీలా ను తీసుకొని మూడు గంటల సమయంలో సెవెన్ హోటల్ వద్దకు రాగా అక్కడ ఉన్న సుధాకర్, ఆదినారాయణ, శ్రీనివాసరావు, యోగా రెడ్డి, నాగిరెడ్డి, చంద్ర లు వెంకటేశ్వరరావు వద్ద ఉన్న ఐదు లక్షలు, మామిడి లీల వద్ద ఉన్న ఏడు లక్షల రూపాయలు మొత్తం 12 లక్షల రూపాయలు చూసి వారిని బాలెంల గ్రామంలో గల నాగేశ్వరరావు ఇంటికి తీసుకువెళ్ళడం జరిగినది. 10 బంగారం బిళ్ళలు కొనడానికి అంగీకరించి వారి వద్ద ఉన్న డబ్బు 12 లక్షల రూపాయలు తీసుకొని వారికి ఐదు బిల్లలు ఇవ్వడం జరిగింది. మిగతా డబ్బు చెల్లించిన తర్వాత ఐదు బిళ్ళలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసు వారు తనిఖీలు నిర్వహిస్తారు దొరికిపోతామని ఉద్దేశంతో డబ్బును ఇర్రి నరేష్ వద్ద ఉంచాలని నాగేశ్వరరావు చెప్పినాడు. 8వ తేదీన నాగేశ్వరరావు నరేష్ కు ఫోన్ చేసి డబ్బులు తీసుకొని బాలెంల ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు రమ్మని చెప్పడం జరిగింది, వెంకటేశ్వర రావు వాళ్లు మిగిలిన డబ్బు తీసుకువస్తే మిగిలిన 5 బిల్లలు ఇస్తాము డబ్బు తీసుకొని రమ్మని చెప్పగా నరేష్ కన్నయ్యకు అదే విషయం చెప్పగా కన్నయ్య, వెంకటేశ్వరరావు, రవి కారులో బాలెంల ఫై ఓవర్ బ్రిడ్జి వద్దకు వచ్చినారు. దీనిపై సమాచారం తెలుసుకున్న పోలీస్ వారు వారిని పట్టుబడి చేయడం జరిగింది. నకిలీ బంగారము కేసు ఛేదించిన కేసులో బాగా పని చేసిన .రాజశేఖర్, సూర్యాపేట రూరల్ బాలు నాయక్, సూర్యపేట్ రూరల్ సూర్యపేట రూరల్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ .సుధర్శన్, కానిస్టేబుల్స్ .చైతన్య, .ఉమామహేశ్వర్, హోమ్ గార్డ్ సాయి శంకర్ లను ఎస్పీ అభినందించారు.





# పుల్చరల కుంట తండా గ్రామ ప్రజలారా ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఆశీర్వదించండి సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ విస్లావత్ రాజు నాయక్

పుల్చరల కుంట తండా గ్రామంలో దూసుకెళ్తున్న

ఇంటింటి ప్రచారం

బ్యాట్ గుర్తుకే మన ఓటు




**షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలో డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఫరూఖ్ నగర్ మండలంలోని పుల్చరల కుంట తండా గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు సందర్భంగా పుల్చరల కుంట తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా విస్లావత్ రాజు నాయక్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది అనంతరం సర్పంచ్ అభ్యర్థి విస్లావత్ రాజు నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నీటి సదుపాయాలు రహదారులు విస్తరణ డ్రైనేజీ వ్యవస్థ మొరుగులు ప్రజల సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం తనకు మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను కోరారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువత మహిళలు పాల్గొని ప్రచారానికి తమ మద్దతును తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిందని ఆశీర్వదించి గ్రామ అభివృద్ధి తీసుకెళ్తానని గ్రామ పెద్దలు యువకులు , మహిళలు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

# 2 వ విడత, 3 వ విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కలెక్టర్, అబ్జర్వర్ సమక్షం లో పూర్తి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత, మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సమక్షంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. మండలాల వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్ జడ్పీ సీఈవో చందర్, డీపీఓ మురళీ, డీటీఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యులు



**కొత్తగూడెం, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం రామాంజనేయకాలనీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు పోకల శ్రీలత, దారావత్ మంజు, దారావత్ నాగ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు జెవిఎస్ చౌదరి, ఆళ్ల మురళి, ఊకంటి గోపాల్ రావు, జేబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, గౌస్ మొయినుద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల కృషితో 14వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా

- కొమరం సావిత్రి



**బూర్గంపాడు, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సారపాక మేజర్ గ్రామపంచాయతీ 14వ వార్డులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కూటమి అభ్యర్థిని కొమరం సావిత్రి గుర్తు గౌను గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల కృషితో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని కొమరం సావిత్రి తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 14వ వార్డులో కాంగ్రెస్ కూటమి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న కొమరం సావిత్రి ,సారపాక పర్యటనకు విచ్చేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడిడారు.ఈ సందర్భంగా 14వ వార్డులో ప్రజల సమస్యలు,చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు .ఈనెల 11వ తేదీన జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి సర్పంచి అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ గుర్తు కత్తెర గుర్తుపై మరియు 14వ వార్డు మెంబర్ గా పోటీ చేస్తున్న తన గుర్తు గౌను గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తాము గెలిస్తే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషి మరియు ఉమ్మడి జిల్లాలో ఉన్న మంత్రుల సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, మేకల శేషమ్మ, పగడాల దేవేంద్రమ్మ, మర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు





**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే "తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం" సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (%వీజజ%) నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్ అండ్ బి ఈ ఈ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్రేపల్లిలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జోరుగా ప్రచారం...!

కాసాల శరణ్య జనార్దన్ రెడ్డి, నల్గొండ గద్దర్ సింగర్ కాసాల నర్సిరెడ్డి..



**చండూరు మండలం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాసాల శరణ్య-జనార్దన్ రెడ్డి బ్యాలెట్ నమూనా పత్రాలు చేతబూని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఓటు వేయాలని, గుండ్రేపల్లి గ్రామ అభివృద్ధి ఏ విధంగా చేయాలని వివరిస్తూ ప్రతి ఓటరు డబ్బును కాదు, ప్రజల బాగోగులు చూసే అభ్యర్థిని చూసి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నల్గొండ గద్దర్ సింగర్ కాసాల నర్సిరెడ్డి,గుండ్రపల్లి గ్రామ స్థానిక ఎన్నికల ఇంచార్జ్ గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చండూరు భూతరాజు ఆంజనేయులు, ఆల్ ఇండియా కాంగ్రెస్ తెలంగాణ యంగ్ బ్రిగేడ్ సేవాదళ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసాల నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కాసాల పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉయ్యాల నరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుపాటి నరేష్, తిరుమణి హరి,కురుపాటి శివ, ముచ్చపోతుల గణేష్, తదితరులు పాల్గొన్నారు...

# ఎన్నికల కోడ్ ను అమలు చేయలిసాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్

ఎన్నికల కోడ్ ను అమలు చేయాలి



**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ ఎన్నికల కోడ్ను తూచా తప్పకుండా అమలు చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతీ లక్పతి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఏం సి సి, ఎంసీఎంసీ, %ూబా% టీమ్ అధికారులతో సమీక్షించారు. పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు భారతీ లక్పతి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అధికారులందరూ ఎన్నికల నియమావళిని అనుసరించాలన్నారు. రికార్డులలో జాగ్రత్తగా రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి సి, ఎంసీఎంసీ %ూబా% టీమ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల్లో భద్రత పెంపోదించే ఉద్దేశం ప్లాగ్ మార్చ్



**బెల్లంపల్లి డిసెంబర్ 08(అఖండ భూమి న్యూస్):** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని,ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మార్గదర్శకత్వంలో,దేవాపూర్ ఎస్ఐ నేతృత్వంలో సీఐ మందమర్రి,సర్కిల్ ఎస్ఐలు,రామకృష్ణాపూర్,కాసిపేట్ %ఒ% దేవాపూర్ స్టేషన్ల సిబ్బంది,స్పెషల్ పార్టీతో కలిపి మొత్తం 50 మంది పోలీస్ సిబ్బందితో సోమవారం దేవాపూర్ లో విస్తృత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ ఫ్లాగ్ మార్చ్ దేవాపూర్ పట్టణం అలాగే పరిసర గ్రామాలలో నిర్వహించబడింది.ఎన్నికల సమయంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా,పూర్తి స్వేచ్ఛతో,నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సురక్షిత వాతావరణం కల్పించడానికి పోలీస్ శాఖ అందరితో కలిసి కట్టుబడి ఉంది. ఎన్నికల ప్రక్రియలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు,బెదిరింపులు,ఓటర్లపై ఒత్తిడి,అశాంతి సృష్టించే చర్యలు లేదా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం,ద్వేషపూరిత పోస్టులు పంపిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాము. పోలీస్ శాఖ శాంతియుతంగా, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ప్రజలు సహకరించి ఈ ప్రక్రియను సఫలీకృతం చేయాలని పోలీస్ వారు కోరుకున్నారు...

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థితోనే గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది....

కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం.....





**తుర్కపల్లి డిసెంబర్ 8. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జేరిపోతుల కరుణాకర్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల కార్య నిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడు కరుణాకర్ గెలుపు ద్వారా గ్రామం అని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కరుణాకర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య లకు గ్రామ ప్రజలు మద్దతుగా నిలిచి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# నేటి సాయంత్రం నుండి మద్యం దుకాణాల బందు



**హైదరాబాద్ డిసెంబర్ 8. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11న జరగనున్న నేపథ్యంలో నేటి సాయంత్రం ఐదు గంటల నుండి 11వ తేదీ వరకు మద్యం దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లను మూసి వేయడం ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. నిబంధనలను ముల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు....

# గిరయి గుట్ట తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికి ప్రచారం చాలా వేగంగా నడుస్తుంది పాతావత్ కృష్ణవేణి హరి నాయక్

కత్తెర గుర్తుకే మన ఓటు భారీ మెజారిటీతో గెలిపిద్దాం





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** షాద్ నగర్ పరిధిలోని గిరయి గుట్ట తండా గ్రామం తరపున సర్పంచ్ అభ్యర్థిగా పాతావత్ కృష్ణవేణి సోమవారం రోజు ఇంటింటి ప్రచారము నిర్వహించారు ఇంటింటి ప్రచారము నిర్వహించారు గ్రామ ప్రజలు అభిప్రాయాలు తెలుసుకుంటూ గ్రామ సమస్యలు వినూత్నంగా పరిష్కరించి గ్రామ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు మరియు వాడు మెంబర్లను గెలిపించగలరని మనవి ఒకటోవాడు అంగోత్ రాజు రెండు వాడు యన్ రాధికా మూడోవాడు రాజు నాలుగో అనసూయ బలరాం నాయక్ ఐదో వాడు శిరీష సురేష్ ఆరవ వాడు కవిత మంగులాల్ ఏడవ వాడు సువర్ణ మురళి ఎనిమిదో వాడు సరితా కిషన్ మరియు ఈ సందర్భంగా ఈ వార్డ్ మెంబర్ లందరూ కిరాయి గుట్ట తండా గ్రామంలోని మద్దతు ప్రకటించారు గ్రామంలోని రహదారులు కాలువలు మౌలిక వసతులు కల్పిస్తానని పాతావత్ కృష్ణవేణి హరినాయక్ చెప్పారు మరియు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు భారీ ఎత్తున కార్యకర్తలు అందరూ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల అధికారి కే హైమావతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల మైక్రో అబ్జర్వర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం





**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే హైమావతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల మైక్రో అబ్జర్వర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ ట్రేని అయోధ్య రెడ్డి ఎన్నికల మైక్రోఅబ్జర్వర్లకు వారు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించవలసిన విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల నిబంధన మేరకు జరిగే ఎన్నికల సరళిని సునిచితంగా పరిశీలించి అవసరమైన రిపోర్టులను ఎప్పటికప్పుడు ఎన్నికల పరిశీలకులకు అందించాల్సిన బాధ్యత మీపైన ఉంటుందని తెలిపారు. మీకు కేటాయించిన పోలింగ్ లొకేషన్లలో పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్ ను మొదలుకొని పోలింగ్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వసతులు, పోలింగ్ సమయం, ఓట్ల లెక్కింపు పూర్తి అవడం వరకు పూర్తిగా పరిశీలిస్తూ రిపోర్ట్ అందించాలని అన్నారు. 3 విడతలో జరిగే పోలింగ్ లో పోలింగ్ కు ముందు రోజే ఆ మండలంలో రిపోర్ట్ చెయ్యాలని తెలిపారు. మీ డ్యూటీ చాలా కీలకమైన, మీరు కండ్లతో మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. ఎలక్షన్ ప్రక్రియ గూర్చి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డిఎం హరిబాబు మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

# జిల్లాలోని మొదటి విడత గ్రామపంచాయతీ

గజ్వేల్ మండలంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లగా గుర్తించిన 3 గ్రామాలు





**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని మొదటి విడత గ్రామపంచాయతీ గజ్వేల్ మండలంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లగా గుర్తించిన 3 గ్రామాలు శ్రీగిరిపల్లి, సింగాటం, జాలిగామా గ్రామాల పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గజ్వేల్ మండలంలో 3 గ్రామాలు పోలింగ్ స్టేషన్ లు శ్రీగిరిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సింగాటం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జాలిగామా గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని లైవ్ వెబ్ కాస్టింగ్ కొరకు నెట్ కనెక్షన్ ఉండే విదంగా చూసుకోవాలి. అలాగే పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఆయా ఏంపిడిఓ లను ఆదేశించారు. ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం చెయ్యాలని బిఎల్ఓ లను ఆదేశించారు.

# గిరాయి గుట్ట తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా యువ నాయకురాలి అంగోత్ సాలి శంకర్

మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు కు వేసి గెలిపించగలరు

గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో ఎన్నికల వేడెక్కింది గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారాలు జోరందుకున్నాయి. ఇక విషయానికి వస్తే ఇప్పుడు షాద్ నగర్ నియోజకవర్గం లో ఎక్కడ విన్న ఒక గ్రామం గురించే చర్చ జోరుగా నడుస్తుంది. అది ఏ గ్రామం అనుకుంటున్నారా గిరాయి గుట్ట తండా గ్రామం ఎందుకంటే ఈసారి ఆ గ్రామం లో యువ నాయకురాలి అంగోత్ సాలి శంకర్ సర్పంచ్ గా పోటీచేయడమే. ఎప్పుడు ప్రజల మధ్య లో ఉండి ప్రజాసమస్యలు ప్రభుత్వానికి అటు అధికారులకు చేరవేస్తూ వాటిని పరిష్కారం దిశగా తీసుకెళ్తూ ప్రజలకు చేరువైన యువ నాయకురాలి అంగోత్ సాలి శంకర్ ప్రజల ఆశీస్సులతో ఈ సారి గిరాయి గుట్ట తండా గ్రామ సర్పంచ్ గా పోటీలో దిగారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ అభ్యర్థి గా ఈ సారి సర్పంచ్ గా నిలబడడం జరిగిందని సర్పంచ్ ఎన్నికల గుర్తు గా ఉంగరం రావడం జరిగిందని గ్రామ ప్రజలు తనను ఆశీర్వదిస్తున్నారని అన్నారు.యువత తోనే గ్రామభివృద్ధి జరుగుతుందని మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు కు ఓటు వేసి నన్ను గెలిపించుకుంటే గ్రామభివృద్ధి కొరకు తన కృషి చేస్తానని గ్రామం ను అభివృద్ధి చేసి గ్రామం లో గల సమస్యలు తీరుస్తానని అభివృద్ధి అంటే ఇలా ఉండాలని అందరు అనుకునేలా చేసి చూపెడుతానని అన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో మొదటి విడత



**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల ఓటింగ్ ఈనెల 11వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్నందున ఎన్నికల నిబంధనల మేరకు మొదటి విడత ఎన్నికలు జరగనున్న గజ్వేల్, మర్కుక్, ములుగు, జగదేవపూర్, వర్గల్, రాయపోల్, దౌలతాబాద్ మండలాలలోని గ్రామాలలో ఈనెల 9వ తేదీన సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారానికి అనుమతి ఉన్నదని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత మండలాల పరిధిలోని గ్రామాలలో ఈనెల 9వ తేదీన సాయంత్రం 5:00 గంటల తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్నికల నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎన్నికల నిబంధనల మేరకు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 7 మండలాల గ్రామాల పరిధిలోగల మద్యం దుకాణాలను కూడా 9వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి 11వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్యె వరకు మూసివేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో ఆదేశించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

# పోటీ చేసి అభ్యర్థులు ప్రకటనల కోసం ఎం సి ఎం సి పర్మిషన్ తీసుకోవాలి

ఎన్నికల పరిశీలకులు భారతి లక్పతి నాయక్

**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రకటనలు ,అడ్వర్టైజ్మెంట్లు, సోషల్ మీడియా పోస్టులు, పాంప్లెట్లు, ఫ్లెక్సీలు బ్యానర్ల కోసం ఎం సి ఎం సి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ చంబర్ లో ఎం సి ఎం సి సభ్యులు డిపిఆర్ఓ రామచంద్రరాజు, ఎన్ఐసి సందీప్, ఇండిపెండెంట్ జర్నలిస్టు మురళీధర్ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థులన్నీ పర్మిషన్ల కోసం ఎం సి ఎం సి కమిటీ సిద్ధంగా ఉండాలని, ప్రకటనలు అడ్వర్టైజ్మెంట్ లు పేడ్ న్యూస్ లను ఎప్పటికప్పుడు పరిశీలించలన్నారు. అభ్యర్థులు పలు అనుమతుల కోసం కింది నెంబర్లు సంప్రదించాలన్నారు. డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు 9949922291 ఎన్ఐసి మేనేజర్ సందీప్ కుమార్...7337340816 ఇండిపెండెంట్ జర్నలిస్టు మురళీధర్ 7382364453 పై నంబర్లు సంప్రదించి పలు ప్రకటన అనుమతులు పొందాలని తెలిపారు.

# గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు 9వ తేది సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనున్నది

**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు 9వ తేది సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కాలంలో బయట నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంగం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన స్పష్టంచేశారు.

# కలెక్టరేట్ పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్(ఈవిఎం) గోదాం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు






**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సోడిసెంబర్ 8మవారం కలెక్టరేట్ పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్(ఈవిఎం) గోదాం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్శనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఈవిఎం గోదాం ను నియమావళి ప్రకారం ఓపెన్ చేసి సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాల వారీగా మిషన్ లను భద్రపరిచిన ద్వారాలను వాటికున్న సీల్ లను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం అన్ని భద్రత చర్యలు తీసుకుంటున్నామని, గోదాం లోపల, బయట, చుట్టు పరివారం మొత్తం ప్రతిదీ సిసి కెమెరాలో నిక్షిప్తం అవుతాయని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. విజిటర్ రిజిస్టర్ లో సంతకం చేశారు. అనంతరం గోదాం అందరి సమక్షంలో ముఖ ద్వారానికి తాళం వేసి సీల్ వేసారు. ఈ పూర్తి ప్రక్రియ వీడియో గ్రపీ తీశారు.

# లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో చోరీ

-మధ్యాహ్నం మూడు గంటల సమయంలో..

-పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్వ సమాజ్ సభ్యులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని గోల్ బంగ్లా వద్ద గల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు నగదు ఉన్న హుండి, హల్మర పగలగొట్టి వెండి, బంగారు కానుకలు, హుండీలో 70 వేల వరకు ఉండవచ్చని అంచనా వేసి సర్వ సమాజ్ సభ్యులు అంచనా వేశారు. గతంలో కూడా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దొంగతనం జరిగిందని సర్వసమాసభ్యులు తెలిపారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేయాలని కోరుతూ సర్వ సమాజ్ అధ్యక్షుడు కొట్టాల సుమన్, కార్యదర్శి రవి, హిందూ వాహిని కమిటీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, మనీ, దొండి శ్యామ్ లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన ఎన్నికనిర్వహణనే లక్ష్యం సంగా రెడ్డి జిల్లా ఎస్పీ



ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణనే లక్ష్యం

సంగా రెడ్డి జిల్లా ఎస్పీ గారు పరితోష్ పంకజ్ ఐపీఎస్

**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ప్రజల్లో భద్రతా భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో, సంగా రెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నీ కంది ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామ లలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సంగా రెడ్డి సబ్ డివిజన్ డిఎస్పీ సత్తయ్య గారు స్వయంగా నాయకత్వం వహించారు. ఈ మార్చ్లో పోలీసు బలగాలు, ఆర్మ్ ఫోర్స్ పోలీసులు ఇతర భద్రతా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ సత్తయ్య మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే అసాంఘిక శక్తులకు, రౌడీషీటర్లకు బలమైన హెచ్చరిక పంపడమేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన మరియు అతి-సున్నితమైన గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేశారు అని డీఎస్పీ గారు హామీ ఇచ్చారు. ప్రజలకు కీలక సూచనలు చేస్తూ, ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఇతరులను భయపెట్టేందుకు ప్రయత్నించినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో కేవలం పోలీసుల పాత్రే కాక, ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని తెలిపినారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సచివాలయ సిబ్బంది సమయ పాలన విధిగా పాటించాలి.

డిప్యూటి ఎంపీడీవో శ్రీనివాసరావు అదేశాలు.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సచివాలయ ఉద్యోగులు తమ విధులకు సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. కొయ్యూరు మండలం రేవాళ్ళ సచివాలయాన్ని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు సందర్శించారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టిక మూమెంట్ రిజిస్టర్ ఇతర రీజిస్టర్ల ను పరిశీలించారు. గత కొంత కాలంగా సచివాలయాల్లో సిబ్బంది సకాలంలో హాజరు కాలేనట్టుగా ఉన్న పిర్యాదుల నేపథ్యంలో సచివాలయ ఉద్యోగులంతా విధిగా టైమ్ కి హాజరు కావలసిందేనని ఆదేశించారు. ఇక్కడ కార్యాలయ సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నందున ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.రికార్డుల తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం చేయటంలో ముందుదాలాన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నీ సంక్షేమ పథకాలకు సకాలంలోపంపిణీ పూర్తి చేసి ప్రతి అర్జీధారునికి జవాబుదారి తనంగా పనిచేయాలని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ సందర్శనలో పంచాయితీ సెక్రటరీ టి.శివ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ విఘ్నేష్, డిజిటల్ అసిస్టెంట్ మన్మదరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన.. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**ఈవారందాత స్వర్గీయ మట్టి చలమయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారులు మట్టే శ్రీనివాస్, సింగర పద్మా రాజు, శ్రీహర్ష ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్ నిర్వహణ**







**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈసోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన స్వర్గీయ మట్టేచలమయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మట్టే శ్రీనివాస్, మట్టే సింగర పద్మరాజు,మట్టే శ్రీహర్షఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్నా క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగాజగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా అన్నదాత మట్టేశ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చేందుకే జగ్గంపేటలో దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారని ఈ వారం ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని అతితొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ వారం మా నాన్నగారి జ్ఞాపకార్థం మా సోదరులు అన్నదానం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మద్దాల సత్యనారాయణ, సత్యనారాయణ, సర్వసిద్ధి లక్ష్మణరావు, ముంద్రు ఎర్రబాబు, రాయి సాయి, వేములకొండ జోగారావు, పిలా మహేష్, బద్ది సురేష్, యల్లమిల్లి సీఎం, దాపర్తి సీతారామయ్య, మారిశెట్టి రాధా, నకిరెడ్డి సూర్యవతి, ఎండి కాజా, సేవా వెంకన్న బాబు, సలాపు చిన్న అప్పారావు, కానవ రెడ్డి నాగబాబు, కోడూరి రమేష్, బండారు నాని, మారిశెట్టి గంగ, నాగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపట్నం హత్య కేసు నిందితుడు అరెస్ట్



**ప్రతినిధి అతి శీను డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో ఇటీవల జరిగిన హత్య కేసు నిందితుడను సోమవారం ఉదయం అదుపులోకి తీసుకున్న విషయం పెద్దాపురం నుండి ఎస్పీ శ్రీ హరి హర రాజు విలేకరుల సమావేశంలో తెలిపారు. జగ్గంపేట సర్కిల్ కార్యాలయంలో సిఐ వైఆర్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన కిర్లంపూడి హత్య కేసు పై కొన్ని విషయాలు తెలిపారు. ఈనెల 5వ తేదీన రాత్రి భూపాలపట్నం గ్రామంలో అంబేద్కర్ బొమ్మ వద్ద జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితుడు కుళ్ల రాజబాబు (46)ను ఎన్హెచ్16 రామవరం గ్రామం 869 నెంబర్ స్టోన్ వద్ద జగ్గంపేట సీఐ, కిర్లంపూడి ఎస్సై, పోలీస్ బృందం అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ప్రధాన నిందితుడుతో తన తమ్ముడు కుళ్ళ నాగేశ్వరరావుతో కలిసి హత్య చేసినట్టు నిందితుడు ఒప్పుకున్నట్టు తెలిపారు. గతంలో వీరి ఇరువురికి పాత కక్షలు ఉన్నట్టు తెలిపారు. ఆ కారణం చేత ఐదవ తేదీన ఉదయం వేర్వేరు ఐరన్ రాడ్లతో కాకర అప్పారావును కుట్టి చంపి రాడ్లను అక్కడ వదిలి వెళ్లారన్నారు. నిందితుడు నాగేశ్వరరావు కోసం ప్రత్యేక బృందాలు గాలింపు అనంతరం సోమవారం ఉదయం పట్టుబడినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## రాజేంద్రప్రసాద్ మానవతా సేవలు వెలకట్టలేనివి: ప్రత్తిపాటి

**సీసీఎల్ వ్యవస్థాపకులు పట్టణంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకానికి రూ.15 లక్షల విరాళమందించి తన ఉదారత చాటుకున్నారు**

**మాజీమంత్రి ప్రత్తిపాటితో సమావేశమైన సీసీఎల్ సంస్థ వ్యవస్థాపకులు చల్లా రాజేంద్రప్రసాద్**



**చిలకలూరిపేట డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సీసీఎల్ (ప్రొడక్ట్స్) వ్యవస్థాపకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న మానవతాసేవలు వెలకట్టలేనివని, వారి సహకారంతో పేదల జీవితాలు వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దిగ్గజ వ్యాపారవేత్త, సామాజిక సేవా తత్పరులు చల్లా రాజేంద్రప్రసాద్ .. తనను కలిసిన సందర్భంగా ప్రత్తిపాటి ఆయన్ని ఘనంగా సన్మానించారు. స్థానిక నివాసంలో ప్రత్తిపాటితో సమావేశమైన రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి.. ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. పేట ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ఏర్పాటు, నిర్వహణలో రాజేంద్రప్రసాద్ తనవంతు చేయూత అందించినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సతీమణి భువనేశ్వరి చేతులమీదుగా గతంలో ప్రారంభమైన తాగునీటి పథకం కోసం రూ. 15లక్షల విరాళం అందించడం ద్వారా రాజేంద్రప్రసాద్ తన సేవా తత్పరతను చాటుకున్నారని, ఆయన దాతృత్వంతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. రాజేంద్రప్రసాద్ మాదిరే ఉన్నతస్థానాల్లోని ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాల్ని పేదల జీవితాల్లో వెలుగులు నింపే మహోన్నతులుగా మార్చాలనే సదాశయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4కు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ (సీఎస్ఆర్) లో భాగంగా సంపన్నులు తమ సంపాదనలో ఎంతోకొంత పేదల అభ్యున్నతికి వినియోగించి, సమాజ ప్రగతికి తోడ్పాటు అందించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

## 4 కోట్ల అంచనా వ్యయంతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా పగిడ్యాల నందికొట్కూరు బీటీ రహదారి ప్రారంభం





**నందికొట్కూరు డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా పగిడ్యాల నుంచి నందికొట్కూరు వరకు నిర్మించనున్న బీటీ రహదారికి ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో 10 కిలోమీటర్ల పొడవున ఈ రహదారిని ఫైబర్ టెక్నాలజీతో అత్యాధునికంగా నిర్మించనున్నారు. రహదారి పనులకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం శంకుస్థాపన చేశారు. రహదారుల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో ఈ కీలకమైన ప్రాజెక్టు సాధ్యమైందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ రహదారి పూర్తయితే పగిడ్యాల%-%నందికొట్కూరు మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గి ప్రజలకు రాకపోకల్లో మరింత సౌలభ్యం కలగనున్నదని పేర్కొన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ఇంజనీరింగ్ శ్రీధర్ రెడ్డి, డిఈ మనోదర్ రెడ్డి,మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, క్లస్టర్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, సిరి గౌడ్, జనసేన నాయకులు రవికుమార్ కార్యకర్తలు అభిమానులు పగిడ్యాల ల గ్రామం ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జే కొత్తూరు దుర్గమ్మ అమ్మవారికి 30 వేల రూపాయల విలువగల ఇత్తడి మకర తోరణం బహుకరించిన తేలు రామకృష్ణ రాజేశ్వరి దంపతులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జే కొత్తూరు గ్రామదేవత, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహం వెనకాల మకర తోరణం ఏర్పాటు చేసేందుకు గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన తేలు రామకృష్ణ రాజేశ్వరి దంపతులు వారి కుమారులు సత్య నగేష్, గణేశ్వరరావు 30 వేల రూపాయలతో 18 కేజీల ఇత్తడి మకర తోరణం తయారు చేయించి అమ్మవారికి అందించారు. ఈ మకర తోరణాన్ని అమ్మవారి జాతర మహోత్సవం రోజున జగ్గంపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి రఘునాథరావు చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు జే కొత్తూరు గ్రామ పెద్దలు సమక్షంలో అమ్మవారికి అలంకరించామని కొత్తూరు ఆలయ కమిటీ చైర్మన్ నకిరెడ్డి శివ తెలియజేశారు.

## కొత్తపల్లి గ్రామస్తులకు రహదారి సౌకర్యం కల్పించండి

**టిడిపి యూనిట్ ఇంచార్జ్ సుంకరి బాలకృష్ణ**

**35 లక్షలతో ప్రతిపాదనలు. సర్పంచ్ చంద్ర రావు**



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** దశాబ్దాల కాలం నుండి రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని టిడిపి నాయకులు అంతడా పంచాయితీ యూనిట్ ఇన్చార్జ్ సుంకరి బాలకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండలంలో అంతాడ పంచాయతీ కొత్త పెల్లి గ్రామంలో 12 కుటుంబాలకు రహదారి సౌకర్యం లేక నానా అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 12 కుటుంబాల ప్రజలు బయట ప్రాంతానికి రావాలంటే పంట పొలాల నుండి వెళ్ళవలసిన దుస్థితి నెలకొంది అన్నారు ఈ సమస్యపై ఉన్నతాధికారులు టిడిపి నాయకులు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.

**35 లక్షలతో ప్రతిపాదనలు పంపాం. సర్పంచ్ చంద్ర రావు**

కొత్తపెల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పనులు నిమిత్తం 35 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని సర్పంచ్ సుర్ల చంద్రరావు తెలిపారు. నిధులు మంజూరు అయిన వెంటనే ఆ పన్నెండు కుటుంబాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్మాణాలు చేపడతామని తెలియజేశారు

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పి. మాకవరం ఆశ్రమ పాఠశాల విద్యార్థినీ లకు దక్కిన ప్రథమ, ద్వితీయ స్థానాలు

**విద్యార్థినీలకు ఎం సంధ్య అభివందనలు.**






**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మేడమ్ రాణిరుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర స్థాయి పోటీల్లో పెద మాకవరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొందినట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమార్ల సంధ్య తెలిపారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం పెద మాకవరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి ఈ నెల 6,7 తేదీల్లో అనపర్తి లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనిన పెద మాకవరం ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినీలు సోమేల కీర్తి, లోచల రాజ్యాలక్ష్మి,కరాటే లో ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొందినట్టు హెచ్ ఎం సంధ్య తెలిపారు. తృతీయ స్థానంలో దేవరాజు దుర్గా, నాగ లక్ష్మీ లు(9.వ తరగతి విధ్యార్థులు) విజయం సాధించినట్టు తెలియజేసారు. ఇక్కడ గెలిచిన వీరంతా నేషనల్ స్థాయి కారేట్ పోటీల్లో ఆడేందుకు ఎంపికైనట్లు హెచ్ ఎం తెలిపారు. తమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఆయా విద్యార్థినీలకు శిక్షణ అందించిన కారెటే కొచ్ బోయిని నాగేశ్వరావు, మర్రి శ్రీను లకు హెచ్ ఎం కృతజ్ఞతలు తెలియజేసారు. పాఠశాల నుంచి ఈ పోటీలకు వెళ్లిన ముగ్గురు విద్యార్థినీ లకు హెచ్ ఎం సంధ్య,ఉపాధ్యాయులు , సిబ్బంది అభినందనలు తెలిపారు.

## యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పాస్టర్స్ ఫ్యామిలీ మెగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ





**రౌతులపూడి డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామంలో యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పాస్టర్స్ ఫ్యామిలీ మెగా క్రిస్మస్ వేడుకల్లో గౌ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, "ప్రపంచానికి క్రీస్తు బోధనలు శాంతి, సేవ, ప్రేమకు ఆదర్శం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కమిటీ వారు. ఫెలోషిప్ సభ్యులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో పాస్టర్స్ కుటుంబాలు, ఫెలోషిప్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యానం పెట్రోల్ బంక్ వద్ద ప్రతీరోజు ట్రాఫిక్ జామ్ ఫిర్యాదు చేసినా చోద్యం చూస్తున్న పోలీసులు



**యానం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజవర్గం అయిన పోలేరమ్మ గుడివద్ద ఉన్న హిందుస్థాన్ పెట్రోల్ బంక్,భారత పెట్రోలియం బంకుల వద్ద ట్రావెల్స్ బస్సులు రోడ్డుపై నిలిపివేయడం వల్ల ప్రతీరోజు ట్రాఫిక్ జామ్ చేస్తున్నారని పలుమార్లు ట్రాఫిక్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ప్రజలు ఫిర్యాదులు చేసినా పోలీసు అధికారులు స్పందించని తీరు అధోగతి.. ఈ ట్రాఫిక్ జామ్ వల్ల స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు- బాటసారులు- వాహనదారులు- ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,ప్రతీ రోజు ఇదేపరిస్థితి నెలకొంటుందని,ఈ సమస్యపై పోలీసు అధికారులు స్పందించడం లేదంటే పెట్రోల్ బంక్ యజమానులు మరియు ట్రావెల్స్ బస్సులవారి వద్ద నుండి పోలీసు అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందుతున్నాయా అని అనుమానం లేకపోలేదని?? ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అందువల్లనే పోలీసు అధికారులు చర్యలు తీసుకోనడం లేదనే వదంతులు వినిపిస్తున్నాయి..ఏది ఏమైనా యానాం పోలీసు అధికారులు చర్యలు తీసుకోకపోతే పుదుచ్చేరి పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవలసి వస్తుందంటున్న ప్రజలు...

## తిరుమాలిలో సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ఏలేశ్వరం, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలో తిరుమాలి గ్రామంలో సర్పంచ్ సూతి వీర కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద సోమవారం రాజమండ్రీ గౌతమి నేత్రాలయం వారి అనుబంధ సంస్థ అయిన జగ్గంపేట శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది గ్రామ ప్రజలు సేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెడికోవర్ కాకినాడ ఆసుపత్రి వారిచే బీపీ,షుగర్ పరీక్షలు చేసి మధుమేహ సమస్యలని గుర్తించి వారిని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 40 మందికి కళ్లజోళ్లు అవసరం ఉన్నట్టు గుర్తించినట్లు తెలిపారు. వయసు రీత్యా శుక్లాలతో చూపు మసక అయిన వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సకు పంపించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి కంటి చుక్కల మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. నల్ల గుడ్డు(కార్నియా),కంటి నరం(రెటీనా) సమస్యలని గుర్తించి ఆయా వైద్య నిపుణులకు సిఫార్సు చేశారు. కంటి సమస్యల పట్ల అవగాహన తెలియజేసి 40 సంవత్సరాలపై బడిన ప్రతీ ఒక్కరు ప్రతీ ఏడాది క్రమం తప్పక కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించడం జరిగినది. పిల్లలకు మొబైల్ ఫోన్ వల్ల జరిగే నష్టాలను సూచించడం వంటి మరెన్నో విషయాలను డాక్టర్లు తెలియచేసారు.

## విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు కేకే రాజుకు జన్మదిన శుభాకాంక్షలు

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి "రీమల గంగాధర్"**



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నం జిల్లా వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేకే రాజును కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి రీమల గంగాధర్ పుట్టినరోజు సందర్భంగా బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ కేకే రాజు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వైసీపీ పార్టీలో కీలక పదవులు అలంకరించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర సొంత నిధులతో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ





**మాకవరపాలెం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సొంత నిధులతో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. సందర్భంగా సూర్యచంద్ర విద్యార్థులకు విలువైన దిశానిర్దేశం చేస్తూ మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్య అత్యంత కీలకమని, జీవితంలో పెద్ద లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటే ఎవరైనా ఉన్నత స్థాయికి చేరొచ్చని ఆయన ప్రేరణాత్మకంగా సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి మెరుగైన స్థాయికి ఎదగాలని జనసేన పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్య పుస్తకాలు, విద్యా వనరులు అందితే వారు నిస్సందేహంగా పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. మీలో ఉన్న ప్రతిభను నమ్మాలని, ప్రతిరోజూ ఒక చిన్న లక్ష్యాన్ని చేరుకోవడమే పెద్ద విజయాలకు మార్గమని విద్యార్థులకు ఉత్సాహాన్నిచ్చారు. జనసేన చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాల భాగంగా ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ నిర్వహించామని ఆయన వెల్లడించారు. అనంతరం బేస్ బాల్ లో నేషనల్ కు సెలక్టు అయిన విద్యార్థులు జి.రాజేష్, తులసిరాజ్, సిహెచ్.భువనేశ్వరితో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, మాకవరపాలెం మండల ఉపాధ్యక్షులు నమ్మి కొండలరావు, నర్సీపట్నం పార్టీ సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావును పరామర్శ

**నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు "కుసిరెడ్డి శివప్రసాద్"**



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అనారోగ్యంతో విశాఖపట్నం కేర్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కూడా కృష్ణారావును నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివప్రసాద్ పరామర్శించారు. కూడా కృష్ణారావు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న శివ ప్రసాద్ సోమవారం కేర్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య బారి నుండి త్వరగా కోలుకొని ప్రజా జీవితంలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## వనుం వారి రజస్వల వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు, డిసెంబర్ 8(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరులో శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం లో జరిగిన వనుం ఆనందరావు, నాగమణి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి వర్షిణి రజస్వల వేడుకలో పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు చిన్నారి ని ఆశీర్వదించి దీవించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్లా లక్ష్మిభూషణం, చల్లా నానాజీ,ఎలుగుబంటి బూరయ్య,శ్రీపతి వీర్రాజు,గంటా వీర్రాజు,లంకే వెంకటరెడ్డి,ఎరుకొండ గణేష్,లడ్డా,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం అన్న ప్రసాద వితరణపథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళంవై. నాగేశ్వరరావు, పల్నాడు వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేష వస్త్రం సమీర్పించబడ్డాయి .

## ఎమ్మెల్యే సత్యప్రభను కలిసిన ప్రత్తిపాడు సి హెచ్ సి నూతన సూపరింటెండెంట్ సౌమ్య



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ డిసెంబర్ 8):** ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన సూపరింటెండెంట్ గా నియమితులైన డాక్టర్ ఎ సౌమ్య ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి టిడిపి కార్యాలయంలో వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నానితో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ప్రత్తిపాడు పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు సమిష్టిగా పని చేయాలని సూచించారు.ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యంగా తీసుకుని సేవలందించాలని సూచించారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీతో సమన్వయం చేసికుంటూ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తానని,ప్రజల ఆరోగ్య సేవల బలోపేతానికి కృషి చేస్తామని డాక్టర్ సౌమ్య అన్నారు.ఈ కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ వర్షిత వారి వెంట ఉన్నారు.

## సి.ఐ.టి.యు 18వ అఖిల భారత మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**యానం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యానం టాక్సీ స్టాండ్ వద్ద సి.ఐ.టి.యు 18 వ అఖిలభారత మహాసభల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సి.ఐ.టి.యు అఖిలభారత మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు 5 రోజులు పాటు విశాఖపట్నంలో జరుగుతున్నాయని ఈ మహాసభలు జయప్రదం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగింది.కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 29 చట్టాలు రద్దుచేసి,4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని కొత్త చట్టాలవల్ల కార్మికులు శ్రమను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి ఉపయోగపడుతుంది తప్ప,కార్మిక వర్గానికి ప్రయోజనం లేదని, నాలుగు రోజులపాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు కార్మిక,కర్షక, రైతు,ప్రజలపై పడుతున్న ప్రభావం, విద్యార్థి-ఉద్యోగులు ప్రజాసమాస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ పోరాటాలకు నాంది పలుకుతారని,5వ రోజు లక్షలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని దుర్గాప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యానం సి.ఐ.టి.యు కన్వీనర్ కుంచే సత్యనారాయణ,కో కన్వీనర్ టి. శ్రీనివాసరావు,ప్రజా సంఘ నాయకులు ఎస్.కె బాబ్జి,రేవు విష్ణుమూర్తి,ఎలిపే వీరబాబు,సురేంద్ర కుమార్,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తమ డిమాండ్లను పరిష్కారించాలంటూ ఏలేశ్వరంలో సహకార సంఘాల ఉద్యోగులు నిరసన

ఏలేశ్వరం మేనేజర్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేత





**ఏలేశ్వరం, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం జిల్లా సహకార బ్యాంకు వద్ద తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోరుతూ సహకార సంఘ ఉద్యోగులు నిరసన చేపట్టారు.ఏలేశ్వరం,లింగంపర్తి,రాజవొమ్మంగి,అడ్డతీగల (ఎల్లవరం),ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారిచాలని నినాదాలు చేపట్టారు.డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏలేశ్వరం శాఖ మేనేజరుకు అందజేశారు.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని యెడల ఉద్యమం తీవ్ర తరం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.జివో నెంబర్ 36 వెంటనే అమలు చేయాలన్నారు.2019-2024 వేతన సవరణ వెంటనే చేపట్టాలని తెలిపారు.గ్రాడ్యూటీ యాక్ట్ ప్రకారం అమలు చేయాలని,2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తెలిపారు.సొసైటీ లాభ నష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని,సంఘాలకు షేరుధనంపై ఇవ్వాల్సిన 6% డివిడెంట్ వడ్డీ,చెల్లించాలని ఈ సందర్భంగా మీడియాతో తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపర్తి సొసైటీ సీఈఓ,ఏలేశ్వరం మండల సీఐటీయూ కో కన్వీనర్ ఉప్పలపు విజయ్ కుమార్ రాజు,సహకార సంఘాల సీఈఓలు జ్యోతుల శ్రీనివాస్,జె గోపాల కృష్ణ,ఎ మణిరాజు,కో-ఆపరేటివ్ జిల్లా యూనియన్ అధ్యక్షులు కె ఆదినారాయణ,సహచర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు పుణ్యమంతుల రజిని





**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అనాతవరం గవర్నమెంట్ హై స్కూల్, అయినవిల్లి మండలంలోని సిరిపల్లి, వీరవల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు, మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ పుణ్యమంతుల రజని సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ క్లాసు తీసుకోవడం జరిగింది. బాలికలు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలోనూ మరియు బయట జరుగుతున్నటువంటి ప్రతి విషయాన్ని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల పట్ల ముఖ్యంగా ఆడపిల్లల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అభం, శుభం తెలియని చిన్నారులు, బాలికలపై లైంగిక దాడులు రోజురోజుకీ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందని, అందువల్ల విద్యార్థినీలు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్నారులపై దాడులకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ శాతం పరిచయస్తులు, బంధువులే ఉండటం అత్యంత భయంకరమైన అంశమన్నారు. పిల్లల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని తమ వాంఛ తీర్చుకునే వారు ఎక్కువైపోయారని మండిపడ్డారు. ఈ తరహా ఘటనలను నివారించాలంటే కేవలం చట్టాలు కాకుండా సామాజిక అవగాహన కూడా అవసరమని విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. విద్యార్థినీలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని వారికి గుడ్ టచ్, బాడ్ టచ్ లపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిపల్లి, వీరవల్లి పాలెం, అనాతవరం పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గణేశ్వర రావు, ప్రసాద్, కె. రాధ, సంఘ సభ్యులు జంగా తనూజ, కోరుకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పీఎంపీ ఆర్ ఎం పి అసోసియేషన్ చైర్మన్‌గా డా. కేజీ గోవిందరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక..



**నందికొట్కూరు డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో 18 రాష్ట్రాల గ్రామీణ వైద్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సులో అన్ని రాష్ట్రాల నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ జేఏసీ చైర్మన్ డా. కేజీ గోవిందరెడ్డిని జాతీయ పీఎంపీ ఆర్ఎంపి అసోసియేషన్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దేశవ్యాప్తంగా పేద ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్యం అందించడం కోసం, అలాగే సుమారు 50 లక్షల గ్రామీణ వైద్యుల భవిష్యత్తు భద్రత కోసం ఆయన చేసిన కృషికి జాతీయ స్థాయి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. కేజీ గోవిందరెడ్డికి పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు. "పేద ప్రజలకు ప్రథమ చికిత్స అందించడమే మా లక్ష్యం" అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు.ఈ విజయానికి నందికొట్కూరు తాలుకా, కర్నూలు జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున డా. కేజీ గోవిందరెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## అభివృద్ధిలో సంపన్నుల భాగస్వామ్యంతో.. ఉత్తమ ఫలితాలు : ప్రత్తిపాటి

పేదల అభ్యున్నతితో పాటు. అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలి.

ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు, కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం.. ప్రజలు.. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని , పేదల జీవితాల్ని నిలబెట్ట దంతో పాటు. సమాజ నిర్మాణంలోనూ వారు తమదైన ముద్ర వేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కీ.శే.పమిడి శేషమ్మ వర్ధంతి సందర్భంగా ప్రముఖ వైద్యురాలు శ్రీమతి కందిమళ్ల జయమ్మ సహకారంతో మురికిపూడి గ్రామ ఆశ్రమంలో సోమవారం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆర్గనైజేషన్ సభ్యులు.. కూటమినాయకులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ఒయాసిస్ ఆధ్వర్యంలో 3 ఎకరాల్లో నిర్మిస్తున్న ప్రహరీ గోడను పరిశీలించిన ప్రత్తిపాటి తర్వాత సభను ఉద్దేశించి ప్రసంగించారు. పేదల సంక్షేమంతో పాటు.. సమాజాభివృద్ధిలోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని, అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రికైన పీ-4 పథకానికి సార్థకత చేకూరుతుందని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గం నుంచి దేశ, విదేశాల్లో స్థిరపడిన వారిని సంప్రదించి, వారి భాగస్వామ్యంతో గ్రామాల రూపు రేఖలు మార్చేదిశగా కూటమిశ్రేణులు కార్యాచరణ రూపొందించాలన్నారు. మన ఆలోచనలు..ఆచరణల్లో చిత్తశుద్ధి ఉంటే దాతలు కచ్చితంగా చేయూత అందిస్తారని, వారిని ఆ దిశగా ఒప్పించడమే ప్రధానమని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఒయాసిస్ అధ్యక్షురాలు కందిమల్ల జయమ్మ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మద్దూరి వీర రెడ్డి, గట్టినేని రమేష్ , కరణం విజయ, దండా గోపి, కందిమల్ల నారాయణ మూర్తి, పి. రమాదేవి, కోలా విజయ లక్ష్మీ, ఒయాసిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో బెడదగా మారిన అక్రమ మైనింగ్ బాధితులకు న్యాయం చేయాలంటూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆందోళన



**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలో వ్యాప్తిచెందిన అక్రమ మైనింగ్ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పాడేరు కలెక్టరేట్ ఎదుట సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రంపచోడవరం మండలం నర్సాపురం పరిధిలో నల్లరాయి క్వారీ కారణంగా స్థానికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ప్రతినిధులు వివరించారు. ఈ క్వారీకి సంబంధించి అధికారుల నిర్లక్ష్యం, తప్పుడు నివేదికల రూపకల్పన, బాధితులపై ఒత్తిడి, దాడుల ఆరోపణలు సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. అలాగే కొయ్యూరు మండలం బక్కులూరు పంచాయతీలో అక్రమంగా రంగురాళ్ల మైనింగ్ జరుగుతున్నదని, అధికారులు మైనింగ్ మాఫియాతో చేతులు కలిపి వ్యవహరిస్తున్నారని సంఘ నేతలు ఆరోపించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ నర్సాపురం నల్లరాయి క్వారీ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులు కావాలని దాచిపెడుతున్నారు బాధితులు ఫిర్యాదులు చేస్తే వారిపైనే దాడులు, తప్పుడు కేసులు పెట్టే పరిస్థితి నెలకొంది స్థానిక ఎమ్మార్వో, మైనింగ్ ఏడి పాడేరు పై ఎస్సీ%-%ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. బాధితురాలిపై జరిగిన దాడిని కప్పిపుచ్చేందుకు గ్రామస్తులపై కేసులు పెట్టకుండా పోలీస్ విభాగం నాటకాలు ఆడుతోందని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సమస్యను ఆదివాసుల మధ్య గొడవగా మలిచి మైనింగ్ మాఫియా ప్రయోజనాలు కాపాడుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే అధికారులపైనా హైకోర్టులో కేసులు వేస్తాం" అని సంఘ నేతలు హెచ్చరించారు. అల్లూరి జిల్లా ఏజెన్సీ పరిధిలో ప్రజలకు హాని చేస్తున్న అన్ని అక్రమ మైనింగ్‌లను వెంటనే నిలిపివేసి, బాధితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రంగా కోరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతల నాగేశ్వరరావు, బక్కులూరు పంచాయతీ సర్పంచ్ పోట్టిక శ్రీనివాసు, జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, ఉపాధ్యక్షులు చండాలోహిదాసులు, ఎడ్ల సూర్యనారాయణ, పీతా ప్రసాద్, బల్లెం, గంగాభవాని, పొట్టిగా అర్జున్ రావు, భూసరి సావిత్రి, బచ్చుల మంగ, కోపురి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావిధానాల అమల్లో మంత్రి లోకేశ్ ప్రజాభిప్రాయానికి విలువ ఇస్తున్నారు : ప్రత్తిపాటి

ఆడపిల్లల చదువు ఇంటికే వెలుగనే నిజాన్ని బాలికలు నిజం చేయాలి

నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధికి రూ.6 కోట్లకుపైగా నిధుల కేటాయింపు.

నాదెండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ.70 లక్షలతో నిర్మించ నున్న 3 తరగతి గదులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి

విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఆవిష్కరణలు పరిశీలించి వారిని, ఉపాధ్యాయుల్ని అభినందించిన ప్రత్తిపాటి







**చిలకలూరిపేట డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ఎంతో కష్టపడి ఆ స్థానానికి వచ్చారని, ఒక లక్ష్యంతో జీవితాన్ని కొనసాగించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళామూర్తులను బాలికలు ఆదర్శంగా తీసుకొని విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితాల్ని కొనసాగించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో రూ.70 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన తరగతి గదులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.. ముందుగా మహాత్మాగాంధీ, కస్తూర్బా గాంధీ, సావిత్రిబాయి పూలే, బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన వారిని, ఉపాధ్యాయుల్ని అభినందించారు. విద్యార్థినులు తమ ప్రతిభతో తయారుచేసిన వివిధ రకాల ఆవిష్కరణల్ని పరిశీలించి వారిని అభినందించిన అనంతరం ప్రత్తిపాటి సభను ఉద్దేశించి మాట్లాడారు.

**ఆలోచనలకి అనుగుణంగానే విద్యావిధానాలు..**

రాష్ట్రంలోని బాల, బాలికలకు మెరుగైన విద్యాబోధన అందించాలన్న గొప్ప లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. సబ్జెక్ట్ కు ఒక టీచర్ ఉండాలన్న నిర్ణయం లోకేశ్ దేనని, మరెవరూ ఆ విద్యాశాఖ నిర్వహించినా అది సాధ్యమయ్యేది కాదన్నారు. విద్యార్థులు ధరించే యూనిఫామ్ మొదలు, బోధనాంశాలు.. స్టడీ మెటీరియల్.. భోజనం.. ల్యాబ్ లు, కంప్యూటర్ బోధన వంటి వసతుల కల్పనలో లోకేశ్ ఉదారంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి తీసుకునే ప్రతి నిర్ణయంపై మంత్రి లోకేశ్ ప్రజాభిప్రాయం తీసుకుంటున్నారని, వారి ఆలోచనలకి అనుగుణంగానే రాష్ట్రంలో బోధనావిధానాల్లో మార్పులు చేశారన్నారు. చిలకలూరిపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అభివృద్ధికి కూడా ప్రభుత్వం రూ.1.60లక్షలు కేటాయించిం దన్నారు. మొత్తం నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న పాఠశాలల అభివృద్ధికి దాదాపు రూ.6 కోట్లపైన నిధులు అందించారని ప్రత్తిపాటి తెలిపారు. విద్యతోనే పేదరికం.. సమాజ అంతరాలు తొలగిపోతాయని, ప్రాథమిక విద్యాభ్యాసంతో పాటు, పది, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించినప్పుడే ఉన్నత చదువలు తేలికవుతాయన్నారు. విద్యార్థుల అవసరాల్లో అతి ముఖ్యమైన ఆటస్థలం కేటాయింపుపై కూడా త్వరలోనే దృష్టి పెడతామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఆడపిల్లల చదువు ఇంటికే వెలుగనే నిజాన్ని బాలికలు నిజం చేయాలన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులందరి చదువులు పూర్తయ్యేనాటికి వారికి అవసరమైన ఉద్యోగాలు వారికై ఎదురు చూసేలా కూటమిప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరి హరిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ మాధవి లత, ఎంఈవో నారాయణ రెడ్డి, కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన....









**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఖజానాపై భారం పడని సహకార సంఘాల ఉద్యోగులు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో మురమళ్ళలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రాంగణంలో సోమవారం పెద్ద ఎత్తున సహకార పరపతి సంఘాల ఉద్యోగులు యూనియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు సహకార ఉద్యోగుల జిల్లా ప్రతినిధి కుచ్చర్లపాటి శ్రీనివాసరాజు ఆధ్వర్యం వహించారు. కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 36 ను విడుదల చేసి ఫాక్స్ ఎంప్లాయిస్ కు హెచ్ ఆర్ పాలసీ నిర్ణయించి అమలు చేయుట గురించి రాష్ట్రస్థాయిలో ఎస్ ఎల్ ఈ సి, జిల్లాస్థాయిలో డి ఎల్ ఈ సి కమిటీలను ఏర్పాటు చేసి సహకార ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయమని ఆదేశించారు. ఆ సాధికారిక కమిటీలు ఇంతవరకు అమలు చేయడానికి చర్యలు తీసుకోలేదని జిల్లా సహకార ఉద్యోగుల సంఘం ప్రతినిధి శ్రీనివాసరాజు పేర్కొన్నారు. 2019 నుండి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు సిఐటియు రాష్ట్ర సహకార ఉద్యోగులు అసోసియేషన్ ఏ ఐ బి ఈ ఏ అనేక నిరసన కార్యక్రమాలు చేస్తూ ఉద్యోగుల న్యాయమని కోరుకునే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి మురమళ్ళ సీఈవో దూలిపూడి శ్రీనివాసరావు విడనాడాలన్నారు. సహకార శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సహకార ఉద్యోగులకు ప్రతి ఐదు సంవత్సరాలకు వేతన సవరణ చేయాలని ఉండగా ఇప్పటివరకు జరగనందున 2019, 2024 తాలూకా పెండింగ్లో ఉన్న వేతన సవరణలను చేయాలని, ఇప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని పలువురు ఉద్యోగులు కోరారు. కూటమి ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులు తమ సమస్యలకు పరిష్కారం చేయకపోతే నిరవధిక నిరాహార దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు. సొసైటీలో ఇటువంటి లావాదేవులు సంఘాలతో ఎటువంటి కంప్యూటర్ రికరణ వర్క్ చేయకూడదని నిర్ణయించామన్నారు. న్యాయమైన డిమాండ్లు పాయింట్ వైజ్ వీటన్నిటిపై ఎస్ ఎల్ ఈ సి వారు రాష్ట్ర యూనియన్ల ఐక్యవేదిక ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని అవి పరిష్కారం అయ్యేవరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని సొసైటీ సీఈఓ లు తేల్చి చెప్పారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక మురమళ్ళ డి.సి.సి.బి మేనేజర్ వి.మనోహర్ సూపర్వైజర్ సుంకర రాంబాబుకు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిసిసిబి బ్రాంచ్ ఆఫీసుల వద్ద సహకార ఉద్యోగులు ధర్నాలు దశలవారీగా చేపడుతున్నామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఐలాండ్ కు చెందిన తొమ్మిది సొసైటీల సీ.ఈ.ఓ లు మురళీకృష్ణ, దాసరి కృష్ణ, సుబ్బరాజు, ఆంజనేయులు, విత్తనాల ప్రసాద్, బాసంత్, చోడిశెట్టివీరబాబు, టీల్ల గొప్ప సోసైటీ రాజు, వెంకటేశ్వరరావు, ప్రసాద్, సిబ్బంది పెద్ద ఎత్తున ప్లే కార్డులు పెట్టుకుని ప్రదర్శన చేశారు. వీరి ఆందోళనకు గుత్తెనదీవి మురమళ్ళ సొసైటీ అధ్యక్షులు చిక్కాల శ్రీనివాస్ పలివెల త్రినాధ రావు సంపూర్ణ మద్దతు సంఘీభావం ప్రకటించారు.

అఖండ భూమి

మంగళవారం 09-12-2025

## నైతిక విలువలు పెంపొందించడంపై విద్యార్థులకు ఎస్ఐఓ శిక్షణ తరగతులు



**యర్రగొండపాలెం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ), యర్రగొండపాలెం యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇస్లామిక్ వొకేషనల్ క్లాసులు శనివారం ప్రత్యేక బహుమతి ప్రదానోత్సవంతో ఘనంగా ముగిశాయి. నాలుగు రోజులపాటు జరిగిన విలువల ఆధారిత తరగతులు, వివిధ పోటీ కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ, ఇటువంటి విలువలతో కూడిన తరగతులు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని చెప్పారు. క్రమశిక్షణ, నైతికత, విద్య ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రధాన అస్త్రాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐఓ జిల్లా అధ్యక్షులు ఖాలిద్ అహ్మద్ మాట్లాడుతూ, యువత సమాజ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. సమయపాలన, క్రమశిక్షణ, బాధ్యత వంటి విలువలను అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, భారతదేశంలో గత 43 సంవత్సరాలుగా విద్యార్థులు, యువకులను చైతన్యపరచి సమాజ పునర్నిర్మాణం వైపు నడిపించేందుకు స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నిరంతరంగా కృషి చేస్తుందని తెలిపారు. జమాఅతె ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు రసూల్ సాహెబ్ విద్యార్థులకు ఇస్లామిక్ బోధనల ప్రాధాన్యతను వివరించారు. కరుణ, నిజాయితీ, సమాజ సేవ వంటి విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. జమాఅత్ సభ్యులు అతర్ బాషా టెక్నాలజీ వినియోగంపై వివరిస్తూ, మొబైల్ ఫోన్లను చదువు, జ్ఞానార్జన కోసం వినియోగించే అలవాటు ఏర్పరచుకోవాలని సూచించారు. జమాఅత్ సభ్యుడు రఫీ సాహెబ్ విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని, దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు సహాబాల జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. పట్టణ అధ్యక్షుడు రియాజ్ మాట్లాడుతూ, "నాలుగు రోజుల పాటు నమాజ్ ప్రాధాన్యత, తల్లిదండ్రుల హక్కులు, మొబైల్ ఫోన్ వినియోగ నైతికత, ప్రవక్త జీవితం, సహాబాల స్ఫూర్తిదాయక ఘటనలు వంటి అంశాలను విద్యార్థులకు బోధించాం" అని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సాఫియుల్లా ఖాన్, సభ్యులు నాసర్, నోమాన్, ఇర్ఫాన్, అరాఫత్, హాఫిజ్ అద్నాన్, హాఫిజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు









**శ్రీశైలం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్దంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

## తెర్నేకల్‌లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

### క్రీడాభిమానులకు క్రీడా పండుగ

**దేవనకొండ, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో ఈ నెల 25-12-2025న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెర్నేకల్ ఎంబీఎం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుంచి పేరొందిన జట్లు పాల్గొననున్నాయి. గ్రామంలో తొలిసారిగా ఇంత భారీ స్థాయిలో కబడ్డీ టోర్నమెంట్ జరగనుండటంతో క్రీడాభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ పోటీల్లో విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నారు. మొదటి బహుమతిగా ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి గారి సహకారంతో రూ.50,016/-లు అందించనుండగా, రెండవ బహుమతిగా తెర్నేకల్ సురేందర్ రెడ్డి రూ.35,016/-, మూడవ బహుమతిగా కొత్త కాపు మధుసూదన్ రెడ్డి రూ.20,016/-, నాలుగో బహుమతిగా దాసరి లుంబంబా రూ.15,016/-లు, ఐదో బహుమతిగా మోగతాల్ అరుణ్ కుమార్ రూ.10,016/-లు ఆరో బహుమతిగా 5016 పులి నరేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ యువకులు, క్రీడా కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రేక్షకులకు సౌకర్యాలు, క్రీడాకారులకు వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ పోటీలు గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. తెర్నేకల్‌లో జరగనున్న ఈ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు కర్నూలు జిల్లాలో క్రీడా చరిత్రలో ఒక విశేష ఘట్టంగా నిలవనున్నాయని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మన్యం గజ గజ.

**జి.మాడుగుల, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మన్యం చలితో వణుకుతుంది. రోజు రోజు కు ఉష్ణోగ్రతలు దిగజారిపోతున్నాయి. సింగల్ డిజిట్ కు ఉష్ణోగ్రత లు పరిమితమవుతున్నాయి. దీంతో పిల్లలు, వృద్ధులు, బాలింతలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్ని దుస్తుల కోసం యువకులు వెంటాడుతున్నారు. సోమవారం మండలంలో 3.9, అనంతగిరి 3.8, దుంబ్రిగుడా 3.9,హుకుంపేట 4.6, ముంచంగి పుట్టు,పాడేరు లో 4.8 పెదబయలు 6.4ఉష్ణోగ్రతలు నమోదు అయినట్టు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాఖ వాతావరణ విభాగం అధిపతి ఆళ్ల అప్పలస్వామి తెలిపారు.

## సెమీ క్రిస్టమస్ కరపత్రములు

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆవిష్కరణ

### పాస్టర్ ఎజ్రా శాస్త్రి సొపాటి ఈ సెమీ క్రిస్టమస్ వేడుకలు

### డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి ఆధ్వర్యంలో







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని సంగుపాలెం క్రీస్తు నిరీక్షణ ప్రార్థన మందిరము మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన (శనివారం) నిర్వహించే మెగా సెమీ క్రిస్మస్ వేడుకలు కరపత్రములను ఈ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎజ్రా శాస్త్రి సొపాటి ఈ సెమీ క్రిస్టమస్ వేడుకలకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మను ప్రేమ పూర్వకంగా కుటుంబ సమేతంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఎల్ వెంకటపతి రాజు నరసరాజు దీనబాబు గ బర్మా జాన్ బాబు చెరుకూరి యాదయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 10 వ తేదీన కొయ్యూరు లో వాటర్ షెడ్ మహోత్సవం

### ఎన్ అర్ జి ఎస్ ఏపిడి లాలం సీతయ్య వెల్లడి.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం (కొయ్యూరు పంచాయితీ పరిధిలో )' వాటర్ షెడ్ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఎన్ ఆర్ జి ఎస్ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి లాలం సీతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కొయ్యూరు పంచాయితీ శివారు రాజులబాబు గుడి వద్ద కేంద్ర ప్రభుత్వం ఆదేశాలపై వాటర్ షెడ్ పథకం తో చేపట్టే' లోకార్పాన లో చెరువులను జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.ఈ ముఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి మరియూ ఎమ్మెల్యే ,ఎంపీపీ, స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు, వాటర్ షెడ్ ఛైర్మెన్ , కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి సించాయి యోజన వాటర్ షెడ్ అభివృద్ధి పథకం -2.0 కింద ఈ ప్రత్యేక మహోత్సవం నిర్వహించనునందున అందరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీడి సీతయ్య , స్థానిక మండల వాటర్ షెడ్ అభివృద్ధి అధికారి శంకరరావు లుఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## గోకవరంలో లోకకళ్యాణార్థం లక్ష్మీ%-%గణపతి హెూమం ఘనంగా నిర్వహణ





**గోకవరం, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో సంకష్టహర చతుర్థి సందర్భంగా గోకవరం తంటికొండ రోడ్డులో ఉన్న సీఎండీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం లక్ష్మీ%-%గణపతి హెూమం వైభవంగా జరిగింది. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భాజపా నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ హెూమం నిర్వహించబడగా, అర్చకుడు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ వేదమంత్రోచ్ఛరణల నడుమ హెూమకార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వర్తించారు. ప్రతి నెల లోకకళ్యాణం కోసం లక్ష్మీ%-%గణపతి హెూమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అన్నదాతలు, వ్యాపారవేత్తలు, కూలీలు, కర్షకులు తదితరులందరూ అభ్యున్నతిని సంతరించుకోవాలని సంకల్పంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. హెూమంలో రామసేన సభ్యులు, భాజపా నాయకులు, స్థానిక భక్తులు, సిబ్బంది పాల్గొని దైవకృప కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## రవాణా అధికారుల పేరుతో వసూళ్లు, ఐదుగురి మరణానికి కారణమైన వ్యక్తి పోలీసుల అదుపులో..!





**చిలకలూరిపేట డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండల పరిధిలో రవాణా శాఖ అధికారుల పేరుతో వసూళ్లకు పాల్పడటంతో పాటు, జాతీయ రహదారిపై ఒక కంటైనర్‌ను ఆపి, ఐదుగురి మరణానికి కారణమైన కేసులో నిందితుడు మదమంచి వెంకట అనుగ్న నాయుడు (వెంకటనాయుడు)ను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వెంకటనాయుడు రవాణా అధికారులమంటూ హైవేపై వాహనాలను ఆపి అక్రమంగా డబ్బులు వసూలు చేసేవాడు. ఈ క్రమంలోనే తాజాగా ఒక కంటైనర్‌ను హైవేపై ఆపడం వలన జరిగిన ఘోర ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు మరణించినట్లు సమాచారం. ఈ ఘటన తీవ్రమైన నేపథ్యంలో, వెంకటనాయుడును చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు తీవ్రత దృష్ట్యా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి మరియు పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు స్వయంగా చిలకలూరిపేట రూరల్ పోలీసు స్టేషన్ కు వచ్చి కేసు వివరాలను సమీక్షించారు పోలీసుల సీరియస్ చర్యలు వెంకటనాయుడు తండ్రి ఏఎస్ఐ మదమంచి శ్రీనివాసరరావు కావడంతో, ఈ వ్యవహారాన్ని పోలీసులు అత్యంత సీరియస్‌గా పరిగణించారు. ఎలాంటి ప్రభావాలకు తావు లేకుండా, ఈ కేసులో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. వెంకటనాయుడుపై పూర్తిస్థాయి విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్యను అభినందించిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**త్రిపురాంతకం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలానికి చెందిన స్థానిక సాహితీవేత్త, అధ్యాపకులు, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య సోమవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని స్థానిక ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు భారతీయ భాషా సమితి విద్యా మంత్రిత్వ శాఖ భారతదేశం, న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ కార్యాశాల డిసెంబర్ 8, 9 తేదీలలో ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య పాల్గొని భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం అభివృద్ధి చేయాలని, సృజనాత్మకంగా ఆలోచించి తెలుగుభాషాభివృద్ధి కొరకు ప్రయత్నం చేయాలని, మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృభాషను మరువకూడదని అన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ భాషను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, మాతృభాష తల్లిపాలవంటిదని, పరభాష పోతపాలవంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సాతుపాటి ప్రసన్న శ్రీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మరియు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్. డి. విల్సన్ (శరత్ చంద్ర), డాక్టర్ ఎస్.తోటకూర ప్రసాద్ తానా సాహితీ వేదిక అధ్యక్షులు అమెరికా, డాక్టర్. కె. గిరిధర రావు భారతీయ భాషా సమితి కోఆర్డినేటర్ అకాడమిక్స్ న్యూఢిల్లి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాసరయ్య రాసిన నడిచే నీడలు పుస్తకాన్ని వారందరూ అభినందించారు.

## అసంపూర్ణంగా ఉన్న పనులు వేగవంతం చేయండి శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్.



**యానం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యానాం కురసంపేట అనుకున్న ఉన్న కల్వర్ట్ పనులకి సంబంధించి నిధులు కేటాయించి పనిప్రారంభ ఉత్తర్వులు వచ్చి నెలలు గడుస్తున్నా కానీ పనులు మొదలు పెట్టకపోవడం అధికారులకు నిర్లక్ష్యం కాంట్రాక్టర్ లు కావాలనే చేయడంలేదని ప్రజా పనులశాఖ ఇ.ఇ సుందరి ను ప్రశ్నించగా సంబధించిన కాంట్రాక్టర్ తో కలిసి స్థలానికి వెళ్ళి పరిశీలించి త్వరగా పనులు మొదలుపెట్టాలని ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా ఇప్పటికే కొన్ని అభివృద్ధిపనులకి భూమిపూజ చేసినా కానీ పనులు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా ఇప్పటికే సుమారు 9.25.కోట్ల రూపాయలనిధులు మంజూరు చేయడం జరిగిందని ఈ నెల 12 తారీకున టెండర్లు పిలవడం మొదలుపెట్టడం జరుగుతుందని తెలిపారు.మరో 10 కోట్లరూపాయల నిధులు అరటికాయ లంక నుండి ఫ్లాగ్ పోస్ట్ వరకు రోడ్డునిర్మాణం పనులు జనవరిలో టెండర్లు పిలవడం జరిగిందని శాసనసభ్యులు గొల్లపల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికార్లు, ప్రజాపనులు శాఖ జె.ఇ లు,కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## అఖండ భూమి కథనానికి స్పందించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్.



**యానం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యానం ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ నిర్వహిస్తున్న ప్రజాఫిర్యాదులు (పబ్లిక్ గ్రీవెన్స్)లో 21-11-25 న ఫిర్యాదుదారుడు ఆదినారాయణ రాతపూర్వకంగా ఫిర్యాదుచేసి సుమారు 18 రోజులు కావస్తున్నా ప్రాంతీయ పరిపాలన స్పందించక పోవడంతో, ఫిర్యాదు దారుడు అఖండ భూమి పత్రిక విలేకరికి సమస్య చెప్పగా దానిని అఖండ భూమి పత్రికలో 7.12.25 ప్రచురించడం జరిగింది. అఖండభూమి కథనానికి(వార్త)కు ప్రాంతీయ పరిపాలన అధికారి 8.12.25 న త్వరితగతిన సమస్యపై స్పందించడంతో ప్రాంతీయ పరిపాలనాధికారి కి ధన్యవాదాలు తెలిపిన ఫిర్యాదుదారుడు.ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రజాసమస్య ఏదైనా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే స్పందించాలని, దీనికిభిన్నంగా యానం నియోజకవర్గంలో పనిచేస్తున్న అధికారుల పనితీరు ఉన్నదని, ప్రజాధనంతో జీతాలు తీసుకుంటున్న ప్రతీ ఒక్కప్రభుత్వ అధికారి ప్రజలకోసం ప్రజా సమస్యల కోసం, పనిచేయాలని ఆదినారాయణ కోరారు. ప్రస్తుత ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ప్రతీ ప్రజాసమస్యను ఇదే విధంగా తీరుస్తే ఎంతో ఆనందదాయకమని ఆదినారాయణ అన్నారు.

## ఏపీ స్టేట్ ఉమెన్స్ కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని.





**నందికొట్కూరు డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు పట్టణంలోని, స్టేట్ గెస్ట్ హౌస్ లో ఏపీ స్టేట్ ఉమెన్స్ కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజను ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల బోకే చేతికి అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని ఉమెన్స్ కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ తో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, చంద్రశేఖర్, నాగార్జున, రాయపాటి శ్రీనివాసులు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో వేదాంతు ఆన్‌లైన్ క్లాసెస్ ప్రారంభం ఎమ్మెల్యే గిత్త జయసూర్య





**నందికొట్కూర్ డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో ఉన్న విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో వేదాంతు ఆన్‌లైన్ క్లాసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై, విద్యార్థులకు ఆధునిక సాంకేతికత ద్వారా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తోందని పేర్కొన్నారు. డిజిటల్ విద్యతో విద్యార్థులలో పోటీ సామర్థ్యం పెరుగుతుందని, భవిష్యత్తులో ఉత్తమ అవకాశాలు సాధించేందుకు ఆన్‌లైన్ విద్య ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడియం వెంకటేశ్వర్లు యాదవ్, భాస్కర్ రెడ్డి, లాయర్ జాకీర్, వేణుగోపాలు, గని, భరత్, కళాఖర్, సురేష్, ఆచారి, ప్రసన్న రెడ్డి, మీనాక్షి దేవి, పోలీస్ సిబ్బంది సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సీఐ సుబ్రహ్మణ్యం తదితరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీ డా. సీఎం రమేష్ గారి మాతృమూర్తి రత్నమ్మ శ్రద్ధాంజలి ఘటించిన - బి.జె.పి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్



**డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ డా సీఎం రమేష్ గారి మాతృమూర్తి క్రి. శే చింతకుంట రత్నమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమం స్వగ్రామం కడప జిల్లా పొద్దుటూరూ, ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో డా. సీఎం రమేష్ గారు,బి.జె.పి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ గారు, బి.జె.వై.యమ్ రాష్ట్ర నాయకులు అడిగర్ల సతీష్,%ఐజవీజ% చైర్మన్ కొట్నీ బాలాజీ,బి.జె.పి సీనియర్ నాయకులు గాదె శ్రీనివాస్ లతో కలిసి రత్నమ్మ చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించి, ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# కొండవీడు సమగ్రాభివృద్ధి రాజధాని అమరావతితో పాటు. జాతీయ పర్యాటకానికే గర్వకారణం : ప్రత్తిపాటి

### సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రత్యేక విజ్ఞప్తి చేసిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్ ):** ఎకో హెరిటేజ్ మరియు టెంపుల్ టూరిజం అభివృద్ధికి అత్యధిక అవకాశమున్న కొండవీడు కోట సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపాలని, కోటకు పూర్వవైభవం తీసుకొచ్చి, రాజధాని అమరావతికే గర్వకారణంగా నిలిచే ప్రధాన పర్యాటక ప్రాంతంగా మార్చి, చిలకలూరిపేట ప్రాంత ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింప చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీమంత్రి నియోజకవర్గ సమస్యలు, పొగాకు రైతుల బకాయిలు... సీసీఐ పత్తి కొనుగోళ్లలో రైతాంగం ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యల్ని ముఖ్యమంత్రికి విన్నవించడంతో పాటు.. కొండవీడు కోట సమగ్రాభివృద్ధి ప్రణాళికకు సంబంధించిన కార్యాచరణ ఆవశ్యకతను వివరించారు. గతంలో రూ.100 కోట్లతో రూపొందించిన ప్రణాళికల్ని ఇదివరకే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి.. మరోసారి దానిగురించి ఆయనతో ప్రస్తావించారు. ప్రసాద్.. దేఖో అప్నా దేశ్.. స్వదేశీ దర్శన్ వంటి కేంద్రప్రభుత్వ పర్యాటకాభివృద్ధి పథకాల భాగస్వామ్యంతో కొండవీడు కోటను జాతీయస్థాయి పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చవచ్చని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి మార్గం సుగమం చేయాలని ప్రత్తిపాటి ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. గతంలో ఇదే అంశంపై తాను కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి అందించారు.

**జాతీయ రహదారితో అనుసంధానంతో..**

కొండవీడు కోటకు టీడీపీ హయాంలో నిర్మించిన ఘాట్ రోడ్డును చౌడవరం నుంచి జాతీయరహదారికి (ఎన్.హెచ్-16) అనుసంధానించాల్సి ఉందని, మధ్యలో టన్నెల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని ప్రత్తిపాటి సీఎంకు వివరించారు. కొండవీడు మార్గాన్ని నేరుగా జాతీయ రహదారితో అనుసంధానిస్తే పర్యాటకుల తాకిడి పెరిగి.. కోట ప్రాశస్త్యం.. విశిష్టతపై ప్రజాకర్షణ పెరుగుతుందన్నారు. తద్వారా రాష్ట్రంలో మరో ప్రధాన పర్యాటక ప్రాంతంగా కొండవీడు చరిత్రకెక్కుతుందని ప్రత్తిపాటి సీఎంకు తెలియచేశారు. కొండవీడు ఫెస్టివల్ ను జాతీయస్థాయి పండుగగా అన్నిశాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చంద్రబాబుకు ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

**మైనారిటీ బాలికల పాఠశాల నిర్మాణానికి నిధులివ్వండి..**

గతంలో టీడీపీ హయాంలో చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో రూ.18 కోట్లతో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికల పాఠశాల నిర్మాణాన్ని గత ప్రభుత్వం అటకెక్కించిందని, దాంతో ఎప్పుడో పూర్తికావాల్సిన విద్యాలయం నేటికీ కాగితాలకే పరిమితమైందని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి తెలియచేశారు. వీలైనంత త్వరగా పాఠశాల నిర్మాణానికి అవసరమై నిధులు కేటాయించాలని, సదరు విద్యాసంస్థ అందుబాటులోకి వస్తే పల్నాడుతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లోని ముస్లిం, మైనారిటీ బాలికలకు నాణ్యమైన విద్యాబోధనకు ప్రధాన కేంద్రబిందువుగా నిలుస్తుందని ప్రత్తిపాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియచేశారు.

# సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యం




మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి






**యర్రగొండపాలెం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** సమిష్టిగా సమన్వయంతో పని చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. బంగారు పథకాన్ని సాధించడం ద్వారా ఎర్రగొండపాలెం యాస్పిరేషనల్ బ్లాక్ సాధించిన విజయమే దీనికి నిదర్శనమని అన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ప్రభుత్వ సిబ్బందికి అభినందన కార్యక్రమాన్ని జిల్లా ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. మంత్రితోపాటు జిల్లా కలెక్టర్.పి.రాజా బాబు, ఒంగోలు ఎమ్మెల్యే.దామచర్ల జనార్ధన రావు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్. గూడూరి ఎరిక్షన్ బాబు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎర్రగొండపాలెం మండల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు జిల్లా మొత్తానికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. వీరి అనుభవాలతో జిల్లా మొత్తాన్నీ ఇదేవిధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతిని ఉన్నత స్థాయి నుంచి నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఈ విజయం లభించిందన్నారు. ఇలాంటి అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సమ్మిళితం చేస్తూ ప్రతి రెవిన్యూ డివిజన్లోనూ ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తున్నామన్నారు.ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ పనితీరుకు ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుంది అని చెప్పారు. అందుకే మండల స్థాయిలో కాకుండా జిల్లా స్థాయిలో ఈ అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. విజేతలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలను కల్పించడంతోపాటు మౌలిక వసతులు అందుబాటులోకి తేవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అదే స్ఫూర్తితో అధికారులు, సిబ్బంది కూడా పనిచేయటం ద్వారా ఎర్రగొండపాలెం మండలానికి ఈ గుర్తింపు లభించింది అన్నారు.ఆయా విభాగాలలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా పర్యవేక్షించిన జిల్లాస్థాయి అధికారులను మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే ఈ సందర్భంగా సత్కరించారు. ముందుగా ఆయా శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వీరు సందర్శించి,సంపూర్ణత అభియాన్ ' కార్యక్రమాన్ని తెలియజేసేలా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింటు వద్ద ఫోటోలు దిగారు.

**యాస్పిరేషనల్ బ్లాక్ అంటే.**

దేశంలో వెనుకబడిన మండలాలను ( బ్లాక్స్), జిల్లాలను గుర్తించి వాటిని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు యాస్పిరేషనల్ బ్లాక్స్, యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. వివిధ శాఖలు సమన్వయంతో పని చేసి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసేలా కొన్ని ప్రత్యేక ఇండికేటర్స్ ను నిర్దేశించింది. వీటి ఆధారంగా సాధించిన పురోగతిని పరిశీలించి వాటికి ర్యాంకులను కేటాయిస్తున్నది. ఈ విధంగా రాష్ట్రంలో 15 మండలాలను ( బ్లాక్స్ ) కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. వాటిలో ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం మండలం కూడా ఉన్నది. ఈ మండలంలో 2023 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ ( ఏ.బీ.పీ) ప్రారంభమైంది. ఈ బ్లాక్ లోని ప్రజల ఆరోగ్య స్థితిగతులు, ముఖ్యంగా చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, భూసార పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయడం, స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు లభిస్తున్న రివాల్వింగ్ ఫండ్ వంటి ఇండికేటర్స్ ను ప్రామాణికంగా నిర్ధారించింది. ఈ విభాగాలలో అద్భుతమైన పురోగతి సాధించడం ద్వారా రాష్ట్రంలోనూ, కేంద్రస్థాయిలోనూ ఎర్రగొండపాలెం బ్లాక్ కు ప్రత్యేక గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం బంగారు పథకాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో సిపిఓ సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ, ఎర్రగొండపాలెం ఎంపీడీవో ( యాస్పిరేషనల్ బ్లాక్ నోడల్ ఆఫీసర్ ) శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మండల స్థాయి సిబ్బంది అందరూ అతిథులు, ఉన్నతాధికారులతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలి... సీపీఐ





**కర్నూలు కలెక్టరేట్ డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రేషన్ బియ్యం సివిల్ సప్లై నుండి ప్రభుత్వం నిర్ణయించిన లారీలలో బియ్యం తరలించకుండా ఇష్టరాజ్యంగా ట్రాక్టర్లతో తరలిస్తుంటే అధికారులకు తెలిపిన పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలి బుక్కాపురం, లింగాలపల్లె గ్రామాలలో ఎంఎస్ ఇన్ఫినిటీ కంపెనీకి సిలిక మైనింగ్ కొరకు రైతుల అభిప్రాయ సేకరణ సరియైన పద్ధతిలో చేయకుండా భూమి ఇవ్వాలని రైతులకు నష్టపరిచే విధానాలను ప్రభుత్వం తలపెడుతుంది వాటిని వెంటనే రద్దు చేయా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వెల్దుర్తి వాళ్లు వినియోగదారుల నుండి ఇష్టరాజ్యంగా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు గ్యాస్ ప్రమాదంలో గాయపడిన, మరణించిన వారికి నష్టపరిహారం చెల్లించాలిమండలంలో జరిగే అవినీతిని మండల అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదు అలాంటి జిల్లా ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిరి మేడం ని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది సమస్యలను పరిష్కరించలేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు డి రాజు బుక్కాపురం లింగాలపల్లె రైతులు సుబ్బ రెడ్డి. ఎల్లారెడ్డి. మారెన్న.తదితరులు పాల్గొన్నారు

## యర్రగొండపాలెం నియోజకవర్గ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి



**యర్రగొండపాలెం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ సమస్యలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని యర్రగొండపాలెం శాసనసభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.సోమవారం ఒంగోలులో డిపిఓ వెంకటేశ్వరావుని తాటిపర్తి చంద్రశేఖర్, సర్పంచులతో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పంచాయతీ నిధులు సర్పంచులు విత్ డ్రా చేసుకోకుండా ఇబ్బందులు పెడుతున్న ఎంపీడీవోలపై చర్యలు తీసుకోవాలని మరియు పంచాయతీ నిధులపై ఎంక్వయిరీ చేసి అక్రమంగా విత్ డ్రా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మరియు సర్పంచులకు సంబంధించిన బిల్లులు త్వరగా మంజూరు. చేయాలని ప్రకాశం జిల్లా డిపిఓకి వినతి పత్రం అందజేశారు.

## నవజీవన పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ




**యర్రగొండపాలెం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని నవజీవన పాస్టర్స్ ఫెలోషిప్ యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షులు మాకం జీవయ్య అన్నారు. సోమవారం నాడు స్థానిక సూర్య టీ స్టాల్ ఆవరణలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని 10 మంది దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నవజీవన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మాకం. జీవయ్య మాట్లాడుతూ దివ్యాంగులు అధైర్యపడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి జీవనం కొనసాగించాలని, ప్రతి ఒక్కరూ దివ్యాంగులకు చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య, వి హెచ్ పి ఎస్ నాయకులు డి. వెంకట నారాయణ, షేక్. ఖాసీంవలి, శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నియమ నిబంధనలు తప్పక పాటించాలి ఎస్సై రామలింగేశ్వరరావు



**ఏలేశ్వరం డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం వాహనదారులు ప్రభుత్వ నియమాలు తప్పక పాటించాలని ఎస్ఐ రామ లింగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా యర్రవరం పోలీస్ ఔట్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాల సంబంధించిన రికార్డులు పరిశీలిచారు, రికార్డులు సరిగా లేని పలు వాహనదారులకు ఫైన్ విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రామ లింగేశ్వరరావు మాట్లాడుతూ వాహనదారులు వాహన పత్రాలతో పాటు, లైసెన్సు, తప్పక కలిగి ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని తెలిపారు, వాహన చట్ట నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## రంపలో శతశాతం రాయితీతో మినుముల విత్తనాల పంపిణీ



**రంపచోడవరం, డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో రంప రైతుసేవ కేంద్రంలో శతశాతం రాయితీపై నాణ్యమైన మినుముల విత్తనాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రభుత్వం రైతుల పంట ఉత్పాదకతను పెంపొందించేందుకు చేపట్టిన సహాయ పథకాలలో భాగంగా ఈ విత్తనాలు ఉచితంగా అందజేయడం జరిగింది. పంపిణీ చేసిన మినుముల విత్తనాలు విబిఎన్%-%8 రకానికి చెందినవని మండల వ్యవసాయ అధికారి లక్ష్మణరావు తెలిపారు. ఈ రకం పంట అధిక దిగుబడిని అందించడంలో ముందంజలో ఉండటంతో పాటు, పురుగులు మరియు తెగుళ్లను తట్టుకునే శక్తి అధికంగా ఉండటం దీనికి ప్రత్యేకత అని ఆయన వివరించారు. ఈ రకం విత్తనాలను వేసి రైతులు మెరుగైన ఆదాయం పొందగలరని కూడా సూచించారు. రైతులు ప్రభుత్వ రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ భూముల్లో మినుముల సాగును విస్తరించాలన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో కూడా విబిఎన్%-%8 రకం పంట తగిన ఫలితాలు ఇస్తుందనే విషయం రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో రంప సర్పంచ్ సి.హెచ్ దేవి, మర్రివాడ సర్పంచ్ కె.కుమారి, పంచాయతీ సమితి సభ్యులు (పీసా) మం.చల్లన దొర, వ్యవసాయ సహాయకుడు వి.ఎ.ఎ మురళి, గ్రామ రైతులు పాల్గొన్నారు. విత్తనాల పంపిణీ అనంతరం అధికారులు రైతులకు సాగు విధానాలు, ఎరువుల వినియోగం మరియు పంట సంరక్షణపై మార్గదర్శకాలు అందించారు.

## యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా పి. నాగ శ్రీనివాసులు



**క్రిష్ణగిరి డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** క్రిష్ణగిరి మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా పి.నాగ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలో చేపట్టిన ఉద్యమాలు,ఆర్థిక నివేదికల కార్యక్రమాలను మండల ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ప్రవేశపెట్టగా సభ ఆమోదించిన అనంతరం మండల శాఖ ఎన్నికలను నిర్వహించారు.ఈ ఎన్నికలను యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు జి. హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎన్నికల సరళిని లక్ష్మీదేవి పర్యవేక్షించారు. యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా కే నాగరాజు, మండల అధ్యక్షులుగా పి నాగ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్. రాజేష్, ఆర్థిక కార్యదర్శిగా మల్లికార్జున లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లా కౌన్సిలర్లుగా డి.రాములు, కే.తాయప్ప, పద్మావతమ్మ, కె.రాజ్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో విద్యారంగంలో వివిధ సమస్యలతో పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామన్నారు.

## ప్రెస్ క్లబ్ స్థలం ఏర్పాటుకు సహకరించండి.. ఏపీయూడబ్ల్యూజే నాయకులు.



**వెల్దుర్తి డిసెంబర్ 08 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి పట్టణంలో ప్రెస్ క్లబ్ స్థలం ఏర్పాటుకు రెవిన్యూ అధికారులు సహకరించాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు సోమవారం గ్రీవెన్స్ నందు డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ వెల్దుర్తి మండల కేంద్రం నందు పాత్రికేయులకు సమావేశ భవనం ఏర్పాటు చేసేందుకు దాదాపు పది సెంట్ల స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల ప్రెసిడెంట్ మాస పోగు ఈశ్వరయ్య, పత్తికొండ నియోజకవర్గం నాయకులు చంద్రశేఖర రావు, ఏపీ డబ్ల్యూజే సభ్యులు రాజశేఖర్, చిన్న రాజు, అంజి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.